


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 26 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 28 - సెప్టెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# రియాలిటీలోకి ఏఐ, క్వాంటం టెక్నాలజీ

## ఏఐ, క్వాంటం రియాలిటీలోకి: బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

ఏఐ(కృత్రిమ మేధస్సు), క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీ లోకి వచ్చేశాయని, ఈ రంగాల్లో కొత్త ఆవిష్కరణలు రావాలని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీని అందుబాటులోకి తెస్తామని, 2030 నాటికి 6జీ సేవలు వస్తాయని సీఎం వెల్లడించారు.

దేశం ప్రస్తుతం నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని, స్మార్ట్‌ఫోన్‌ల వల్ల ఆర్థిక, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని వివరించారు.



ఏపీ : ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడ ఏ కన్వెన్షన్?లో ఇవాళ జరిగిన బీఎస్ఎన్ఎల్?4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త, ఆలోచనలు, ఆవిష్కరణలు రావాలని కోరారు. ఏఐ ద్వారా రియల్ టైమ్ లో మెసేజ్‌లు పంపే పరిస్థితి వస్తుందన్నారు.

2లో

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..



జనసేన శ్రేణులకు, అభిమానులకు పవన్ పిలుపు

- సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు ధైర్యం చెప్పాలని సూచన
- హైదరాబాద్ సహా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వెల్లడి
- మూసీ ఉద్ధృతితో ఎంజీబీఎస్ పరిసరాలు నీట మునిగాయని ఆవేదన
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందన్న పవన్
- ప్రజలు ప్రభుత్వ, వాతావరణ శాఖ హెచ్చరికలు పాటించాలని విజ్ఞప్తి

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని, బాధితులకు మిగతా..2లో

## మహిళలకు ఇకపై ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం




- 'స్త్రీ శక్తి' పథకాన్ని త్వరలో పట్టణాలు, గ్రామాల మధ్య నడిచే ఎలక్ట్రిక్ ఏసీ బస్సులకు విస్తరించాలని APSRTC నిర్ణయం.
- మహిళా ప్రయాణీకుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 1,050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సేవలోకి తీసుకురానున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటన.
- బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, సీట్ల వంటి సౌకర్యాలను మెరుగుపరచడానికి కార్యాచరణ అమలు.
- ఘాట్ రోడ్ల సర్వీసుల్లోనూ పథకం అమలుబి బస్సుల పర్యవేక్షణకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు.

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ఈ పథకం అమలు నిరంతరం సమీక్షిస్తోంది. రికార్డు స్థాయిలో మహిళలు ఈ పథకం సద్వినియోగం చేసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళల నుంచి వస్తున్న స్పందన మేరకు తాజా గా మిగతా..2లో

## ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..



- తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
- రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీపడిందన్న కేటీఆర్
- ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. ఎన్నికలయ్యాక గజనీకాంత్ లా మారిపోయాడు: హరీశ్ రావు

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.



## ఏటీసీ ట్రైనింగ్ తో జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం తీసుకునే వారు ఉన్నారు

సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని వ్యాఖ్య

విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరమన్న ముఖ్యమంత్రి

అవసరమైన స్కిల్స్ యువతలో లేవని పరిశ్రమలు చెబుతున్నాయని వ్యాఖ్య

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని భావించరాదని, ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం పొందుతున్న వారు ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీసీ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, మిగతా..2లో

# విద్యార్థులకు ఇకపై ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్

- (ఏటీసీ)లో ట్రైనింగ్ తీసుకునే విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్ అందించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.
- టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.
- నైపుణ్యం లేకపోవడంతో యువత ఉద్యోగాలు పొందలేకపోతున్నారని, అందుకే స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం తెలిపారు.
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.



: నేటి యుగంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మేడ్చల్ జిల్లా మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు మిగతా..2లో

## ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్.. వెయిటింగ్ అంతా వాటి కోసమేనా?



: తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయిం చింది. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహిం చింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ నిర్వహించిన సమా వేశంలో సీఎస్ రామకృష్ణారావు, అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్... ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు
- సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్
- త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో మిగతా..2లో

## హెచ్-1బీ వీసా.. కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్.. ఇదే వీసాతో ఎదిగిన మస్క్, సత్య నాదెళ్ల, పిచాయ్

హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం

గతంలో 2000 నుంచి 5000 డాలర్ల మధ్య ఉన్న ఈ వీసా ఫీజు

ట్రంప్ నిర్ణయంతో భారతీయుల అమెరికన్ కల చెదిరిపోనుందనే విమర్శలు



ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలోని లక్షలాది మంది సాంకేతిక నిపుణుల జీవితాలను మార్చేసిన హెచ్-1బీ వీసా కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎందరో భారతీయులకు "అమెరికన్ డ్రీమ్"కు ప్రవేశ ద్వారంగా నిలిచిన ఈ వీసా ఫీజును అమాంతం లక్ష డాలర్లకు పెంచుతూ మిగతా..2లో

## బరేలీలో రాళ్ల దాడి.. 1700 మందిపై కేసు.. మత గురువు నిర్బంధం



- బరేలీలో హింసాత్మకంగా మారిన నిరసన ప్రదర్శనలు
- 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ర్యాలీ
- పోలీసులపైకి దూసుకొచ్చిన ఆందోళనకారులు

## పండక్కి ఊరెళ్లేదెలా?.. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల మోత!




- దసరా పండగ సందర్భంగా ప్రైవేటు బస్సుల ఛార్జీల మోత
- మూడింతలు పెంచి ప్రయాణికులపై పెను భారం
- విశాఖకు బస్సు ఛార్జీ విమాన టికెట్ ధరతో సమానం
- నియంత్రణలో విఫలమవుతున్న రవాణా శాఖ అధికారులు
- ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లోనూ 50 శాతం అదనపు ఛార్జీలు

## ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని.. ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్




- ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్
- పాకిస్థాన్‌ది ఉగ్రవాదాన్ని కీర్తించే విధానమంటూ ఫైర్
- ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన విషయం గుర్తుచేసిన దౌత్యవేత్త

# బరేలీలో రాళ్ల దాడి..

# 1700 మందిపై కేసు.. మత గురువు నిర్బంధం

ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో నిన్న ప్రార్థనల అనంతరం చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నిరసనలకు పిలుపునిచ్చిన స్థానిక మత గురువు, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ అయిన తౌకీర్ రజాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ఆయన చేసిన ఓ వీడియో పిలుపుతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసినట్లు అధికారులు తెలిపారు. ఓ పోస్టర్ వివాదం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా చెలరేగుతున్న ఆందోళనల్లో భాగంగా శుక్రవారం బరేలీలో భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే, ఈ ర్యాలీ కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడటంతో, వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘర్షణలో సుమారు 10 మంది పోలీసు సిబ్బందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనల తర్వాత తౌకీర్ రజా ఇంటి వద్ద భారీ సంఖ్యలో జనం గుమికూడి నినాదాలు చేశారు. దీంతో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ హింసాత్మక ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్ట్ చేయగా, 50 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులపై దాడి, అల్లర్లకు పాల్పడటం వంటి సెక్షన్ల కింద మొత్తం 1700 మంది గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, సాధారణ జనజీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి ప్రదర్శనలే జరిగినట్లు సమాచారం.

## పండక్కి ఊరెళ్లేదెలా?.. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల మోత!

దసరా పండగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు చుక్కలు చూపిస్తున్నారు. పండగ రద్దీని అవకాశంగా మలుచుకుని టికెట్ ధరలను అడ్డూ అదుపూ లేకుండా పెంచేస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే ఛార్జీలు రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండటంతో ప్రయాణికుల జేబులకు భారీగా చిల్లు పడుతోంది. కొన్ని మార్గాల్లో అయితే బస్సు ఛార్జీలు ఏకంగా విమాన టికెట్ల ధరలతో పోటీ పడుతుండటం గమనార్హం. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు అక్టోబరు 1న విమాన టికెట్ ధర రూ.4000 నుంచి రూ.4200 మధ్య ఉండగా, అదే రోజున ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.3800 నుంచి రూ.4000 వరకు వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.1200 వరకు ఉండే రైలు థర్డ్ ఏసీ ఛార్జీతో పోలిస్తే ఇది దాదాపు మూడింతలు అధికం. ఇక నాన్-ఏసీ బస్సుల్లోనూ రూ.2,700 వరకు వసూలు చేస్తుండటంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం విశాఖకే కాకుండా విజయవాడ, కాకినాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప వంటి ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణ రోజుల్లో రూ.600 ఉండే కడప టికెట్ ధరను రెట్టింపు చేశారు. పండగ సీజన్‌లో రైళ్లన్నీ రెండు నెలల ముందే పూర్తిగా నిండిపోవడం, ఆర్టీసీ నడిపే ప్రత్యేక బస్సులు డిమాండ్‌కు సరిపడా లేకపోవడంతో ప్రయాణికులకు ప్రైవేటు బస్సులే దిక్కవుతున్నాయి. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేటు ఆపరేటర్లు, డిమాండ్‌ను బట్టి ఎప్పటికప్పుడు ధరలను పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ముందే టికెట్ బుక్ చేసుకున్నా, చివరి నిమిషంలో ప్రయత్నించినా అధిక ఛార్జీల భారం తప్పడం లేదు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు

మరోవైపు, పండగ వేళ నడిపే ప్రత్యేక బస్సులపై సాధారణ ఛార్జీల కన్నా 50 శాతం అదనంగా వసూలు చేసేందుకు ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతివ్వడం ప్రైవేటు ఆపరేటర్లకు మరింత కలిసొచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్టీసీనే ధరలు పెంచుతున్నప్పుడు తాము పెంచడంలో తప్పేముందన్న ధోరణితో వారు వ్యవహరిస్తున్నారు. సామర్థ్య ధృవీకరణ, బీమా వంటి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్న రవాణా శాఖ అధికారులు, అధిక ఛార్జీల వసూళ్లపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని..

# ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్

ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో మండిపడింది. పాక్ ప్రధాని ప్రసంగం ఓ 'అసంబద్ధమైన నాటకం' అని, ఉగ్రవాదాన్ని కీర్తించడం వారి విదేశాంగ విధానంలో భాగమని భారత్ ఘాటుగా బదులిచ్చింది. శనివారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్తావించారు. కశ్మీర్ ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తమ మద్దతు ఉంటుందని, ఐరాస ఆధ్వర్యంలో నిష్పాక్షిక ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించడం యుద్ధ చర్యతో సమానమని హెచ్చరించారు. పాక్ ప్రధాని ప్రసంగం అనంతరం భారత్ తన 'రైట్ ఆఫ్ రిప్లై' హక్కును వినియోగించుకుంది. భారత దౌత్యవేత్త పెటల్ గహ్లోట్ మాట్లాడుతూ పాక్ వాదనలను తీవ్రంగా తిప్పికొట్టారు. "ఈ సభ ఉదయం పాకిస్థాన్ ప్రధాని నుంచి ఓ హాస్యాస్పద నాటకాన్ని చూసింది. వారి విదేశాంగ విధానంలో కీలకమైన ఉగ్రవాదాన్ని ఆయన మరోసారి కీర్తించారు. కానీ, ఎన్ని నాటకాలు ఆడినా, ఎన్ని అబద్ధాలు చెప్పినా నిజాలను దాచలేరు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన మారణకాండకు బాధ్యత వహించకుండా, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ 'రెసిస్టెన్స్ ఫ్రంట్'ను ఐరాస భద్రతా మండలిలో పాకిస్థాన్ కాపాడిందని గహ్లోట్ గుర్తుచేశారు. "ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడంలో, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఒసామా బిన్ లాడెన్‌ను దశాబ్దకాలం పాటు తమ దేశంలో దాచిపెట్టి, ఉగ్రవాదంపై పోరాటంలో భాగస్వామిగా నటించిన దేశం అది. తమ దేశంలో ఉగ్రవాద శిబిరాలు నడుపుతున్నామని వారి మంత్రులే ఇటీవల అంగీకరించారు. ఇప్పుడు ఆ దేశ ప్రధాని స్థాయిలోనూ అదే ద్వంద్వ నీతి కొనసాగడంలో ఆశ్చర్యం లేదు" అని ఆమె అన్నారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో 26 మంది పౌరులు ఉగ్రదాడిలో మరణించిన తర్వాత, 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన సింధు జలాల ఒప్పందంలో భాగస్వామ్యాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపే వరకు ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని భారత్ స్పష్టమైన వైఖరితో ఉంది.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..

మొదటి పేజీ తరువాయి

అండగా నిలవాలని తెలంగాణ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లో మూసీ నదికి వరద పోటెత్తడంతో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) సహా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో వరద బాధితులకు మనోధైర్యం కల్పించడం అత్యవసరమని ఆయన అన్నారు. జనసేన శ్రేణులు తక్షణమే స్పందించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. బాధితు లకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. ఇదే సమయంలో, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టిం దని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలగ కుండా జనసైనికులు తమ వంతు సాయం అందించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనలతో పాటు వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ం

## ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..

మొదటి పేజీ తరువాయి



ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్: హరీశ్

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా.. అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

### బాకీ కార్డులో ఏమున్నాయంటే..

మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతల ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

# రియాలిటీలోకి ఏఐ, క్వాంటం టెక్నాలజీ

మొదటి పేజీ తరువాయి

నడిపించే నాయకుడు లేక ఇన్నాళ్లూ దేశం అవస్థపడిందని, ప్రధాని మోడీ ఇప్పుడు సరైన నేత, సరైన స్థానంలో ఉన్నారని కొనియాడారు. అందుకే స్వదేశీ 4 జీ నెట్వర్క్ లాంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలన్నది తన కల అన్నారు. గతంలో టెలికాం రంగంలో తాను ఇచ్చిన నివేదికతో ఇప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ నెట్వర్క్‌లో దేశంలో బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు ఓ శక్తివంతమైన సంస్థగా అభివర్ణించారు. ప్రస్తుతం 1 బిలియన్ సబ్ స్క్రైబర్లు బీఎస్ఎన్ఎల్‌కు ఉన్నారని చెప్పారు. భారత్ లో తయారు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ వంద దేశాల్లోని వారిని కాపాడిందన్నారు. ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన ఉత్పత్తులను విదేశాలు వినియోగిస్తున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం నాలెడ్జి ఎకానమీ దశలో ఉన్నామని పేర్కొన్నారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. ఇది కేవలం 4జీ లాంటి సేవల ద్వారానే సాధ్యమైందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్ ఫోన్లు ప్రపంచ దేశాలు వాడుతున్నాయని పేర్కొన్నారు. 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపు మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని చెప్పారు.

2030 నాటికి 6జీ సేవలు

2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను రోజూ అందించేలా చేయటం అభినందనీయమన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ 4 జీ నెట్వర్క్ ప్రారంభించుకోవటం ఓ చారిత్రాత్మక దినమని చెప్పారు. 4జీ స్టాక్‌ను దేశీయంగా తయారు చేసే అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోడీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారు చేశారని కొనియాడారు. ప్రధాని సూచిస్తే డిజిటల్?కరెన్సీపై రిపోర్టు ఇచ్చామని గుర్తు చేశారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీని అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. రకరకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి ఇక మారాలని తెలిపారు.

## హెచ్-1బీ వీసా.. కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్..

## ఇదే వీసాతో ఎదిగిన మస్క్, సత్య నాదెళ్ల, పిచాయ్

మొదటి పేజీ తరువాయి

ెప్టెంబర్ 21న ప్రకటన విడుదల చేశారు. గతంలో కేవలం 2,000 నుంచి 5,000 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును ఇంత భారీగా పెంచడం టెక్ పరిశ్రమలో, వలసదారుల వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నిర్ణయం... ప్రపంచ టెక్ రంగాన్ని ఏలుతున్న ఎలాన్ మస్క్, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ వంటి దిగ్గజాలు సైతం ఒకప్పుడు ఇదే వీసాపై ఆధారపడి అమెరికాలో తమ ప్రస్థానాన్ని ప్రారంభించారన్న వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. అమెరికా సాంకేతిక ఆధిపత్యానికి పునాదులు వేసిన ఈ వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇది మానవతా సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించింది. అయితే, ఈ నిర్ణయం అమెరికా టెక్ పరిశ్రమపై దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా పౌరసత్వం, వలస సేవల గణాంకాల ప్రకారం, ఆమోదం పొందిన మొత్తం హెచ్-1బీ దరఖాస్తులలో 71 శాతం భారతీయులే ఉన్నారు. ఇప్పుడు ఈ కొత్త ఫీజు విధానం వల్ల చిన్న, మధ్య తరహా టెక్ కంపెనీలు విదేశీ ప్రతిభను ఆకర్షించడం దాదాపు అసాధ్యంగా మారనుంది. కేవలం అతిపెద్ద టెక్ కంపెనీలు మాత్రమే ఈ భారాన్ని మోయగలవు. ఇది ఆవిష్కరణల వేగాన్ని తగ్గించడమే కాకుండా, అమెరికాలో నైపుణ్యాల కొరతకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందరో భారతీయ విద్యార్థులు అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించి, ఆ తర్వాత హెచ్-1బీ వీసా ద్వారా అక్కడే స్థిరపడాలని కలలు కంటారు. ఈ నిర్ణయం వారి ఆశలపై నీళ్లు చల్లినట్టయింది.

టెక్ దిగ్గజాలను నిలబెట్టిన హెచ్-1బీ వీసా:

నేడు ప్రపంచ సాంకేతిక రంగాన్ని శాసిస్తున్న ముగ్గురు కీలక వ్యక్తులు తమ కెరీర్ తొలినాళ్లలో హెచ్-1బీ వీసాపైనే ఆధారపడటం గమనార్హం. ఈ వీసా కార్యక్రమం అమెరికాకు ఎంతటి మేధో సంపత్తిని అందించిందో చెప్పడానికి వారి విజయగాథలే నిదర్శనం.

ఎలాన్ మస్క్: ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే అవకాశం ఉన్న ఎలాన్ మస్క్.. టెస్లా, స్పేస్ఎక్స్, న్యూరాలింక్, ఎక్స్ కార్ప్ వంటి విప్లవాత్మక కంపెనీలను నిర్మించారు. ఆయన ప్రపంచ నలుమూలల నుంచి అత్యుత్తమ టెక్ నిపుణులను తన కంపెనీలలో నియమించుకున్నారు. మస్క్ తొలుత జే-1 ఎక్స్ఛేంజ్ వీసాపై అమెరికాలోకి ప్రవేశించి, ఆ తర్వాత తన విద్య, వ్యాపార కార్యకలాపాల కోసం హెచ్-1బీ వీసాకు మారారు. ఈ వీసా ప్రాముఖ్యత గురించి ఆయన గతంలో గట్టిగా వాదించారు. డిసెంబర్ 28న ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ, "స్పేస్ఎక్స్, టెస్లాతో పాటు అమెరికాను బలోపేతం చేసిన వందలాది కంపెనీలను నిర్మించిన ఎందరో కీలక వ్యక్తులతో పాటు నేను కూడా అమెరికాలో ఉండటానికి కారణం హెచ్-1బీ వీసానే" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ విషయంపై తీవ్ర పదజాలంతో స్పందిస్తూ, "ఈ అంశంపై నేను ఊహించని స్థాయిలో యుద్ధం చేస్తాను" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల: మైక్రోసాఫ్ట్ సీఈఓగా కంపెనీని కొత్త శిఖరాలకు చేర్చిన సత్య నాదెళ్ల, 1990లలో తన కెరీర్‌ను హెచ్-1బీ వీసా కిందనే ప్రారంభించారు. ప్రపంచ ప్రతిభను ఆకర్షించడానికి ఈ కార్యక్రమం ఎంత ముఖ్యమో ఆయన పలుమార్లు నొక్కిచెప్పారు. ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి ఇది అత్యంత కీలకమని, హెచ్-1బీ కేవలం ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించే వీసా మాత్రమే కాదని, అది అమెరికా ఆర్థిక వ్యవస్థకు, దాని రీరీద్వారా ప్రపంచ ఆధిపత్యానికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన విశ్వసిస్తారు. సుందర్ పిచాయ్: ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా అమెరికాకు అంతర్జాతీయ విద్యార్థిగా వచ్చి, ఆ తర్వాత హెచ్-1బీ వీసాకు మారారు. వలసదారుల హక్కుల కోసం, వారి అవకాశాల కోసం ఆయన నిరంతరం తన గళాన్ని వినిపిస్తూ ఉంటారు. జూన్ 23, 2020న, అప్పటి ట్రంప్ ప్రభుత్వం వలసదారుల వర్క్ వీసాలను నిలిపివేస్తూ జారీ చేసిన ప్రకటనపై ఆయన తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఎక్స్‌లో ఆయన స్పందిస్తూ, "అమెరికా ఆర్థిక విజయంలో వలసలు అపారమైన సహకారం అందించాయి. టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టాయి. అలాగే గూగుల్ ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి కూడా అవే కారణం. తాజా ప్రకటన నన్ను నిరాశపరిచింది. మేము వలసదారులకు అండగా నిలుస్తాము, అందరికీ అవకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తాము" అని పేర్కొన్నారు. పిచాయ్ నాయకత్వంలో గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్, పిక్సెల్ ఫోన్లు వంటి హార్డ్‌వేర్ రంగాలలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసింది. ఈ విజయాల వెనుక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన ఉద్యోగుల కృషి ఉందని ఆయన పదేపదే చెబుతారు. కాగా, ఈ విషయంపై దౌత్యపరమైన మార్గాల్లో చర్చలు జరిపి, ఒక పరిష్కారం కనుగొనాలని భారత్ ప్రయత్నిస్తోంది.

## దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్...

## ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్..

## వెయిటింగ్ అంతా వాటి కోసమేనా?

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎలక్షన్ నిర్వహణకు ఎక్సైజ్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల నివేదికలను ఎలక్షన్ కమిషన్ తీసుకుంది. మొదట ఎంపిటీసీ ఆ తర్వాత సర్పంచ్: మొదట ఎంపీటీసీ ఎన్నికలు ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో నిర్వహించాలని భావిస్తుండగా రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం నుంచి నివేదికలు అందిన వెంటనే నోటిఫికేషన్ షెడ్యూల్ రిలీజ్ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కరసత్తు వేగవంతం చేస్తోంది. ఇక కోర్టుల్లో కేసులను సైతం ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో కోర్టునుంచి ఆదేశాలు ఏమైనా వస్తే ఆమెరకు నిర్ణయం ఉండేలా ఎన్నికల సంఘం అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. కానీ తాజా పరిణామాల నేపథ్యంలో ఈ గడువు లోపు ఎన్నికలు పూర్తి చేసే పరిస్థితి లేనందునా ఆలోపు నోటిఫికేషన్ షెడ్యూల్ అనౌన్స్ చేసి వచ్చే నెలాఖరులోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు సమాచారం.

## ఏటీసీ ట్రైనింగ్ తో జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం తీసుకునే వారు ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కానీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు యువతలో కొరవడ్డాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు లభించడం లేదని పలు కంపెనీలు చెబుతున్నాయని అన్నారు. రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. నిరుద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన భవిష్యత్తును మారుస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజుల్లో సాంకేతిక నైపుణ్యం తప్పనిసరి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడటం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ కలిగించవద్దని హితవు పలికారు.

## మహిళలకు ఇకపై ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

మొదటి పేజీ తరువాయి




ఈ పథకం మరిన్ని బస్సులకు వర్తింప చేసేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఈ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు కీలక ప్రకటన చేసారు. ఏపీలో స్త్రీ శక్తి పథకం కు ఆదరణ పెరుగుతోంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రస్తుతం అయిదు కేటగిరీల బస్సుల్లోనే ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. తొలుత ఘాట్ రోడ్ల సర్వీసుల్లో అమలు చేయలేదు. ఆ తరువాత లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఘాట్ రోడ్ల సర్వీసుల్లోనూ అమలు చేస్తున్నారు. ఉచిత ప్రయాణం బస్సులను గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అదే విధంగా ఈ బస్సులకు ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. కాగా.. ఈ పథకం మరిన్ని బస్సులకు విస్తరించి అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. ఇప్పటివరకు సాధారణ సర్వీసుల్లో మాత్రమే అమలవుతున్న ఈ పథకాన్ని, త్వరలో ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వినియోగిస్తున్న ఈ పథకం అమలుకు మరిన్ని నిర్ణయాలను తీసుకుంటున్నట్లు ఎండీ ద్వారకా తిరుమల రావు వివరించారు. పట్టణాలు, గ్రామాల మధ్య నడిచే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే సేవలోకి తీసుకురాబోతున్నామని చెప్పారు. వీటిలో 300 తిరుపతికి, మిగిలిన 700 బస్సులు రాష్ట్రంలోని 13 ప్రాంతాలకు కేటాయించనున్నట్లు వివరించారు. స్త్రీశక్తి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రతిరోజూ లక్షలాది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని చెప్పారు. అదే సమయంలో ప్రయాణీకుల సదుపాయాలను పెంచుతున్నామని వివరించారు. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అన్ని బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సీట్లు వంటి సదుపాయాలను మెరుగుపర్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు.

# విద్యార్థులకు ఇకపై ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్

మొదటి పేజీ తరువాయి

వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2034 నాటికి ఇక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ.. 2047కు మూడు మిలియన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ఆకాంక్షించారు. దేశంలో రెండున్న శాతంగా ఉన్న మనం 5 శాతం జీడీపీని దేశానికి అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 5 శాతం జీడీపీని 10 శాతానికి పెంచేందుకు తెలంగాణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం దావోస్ పర్యటనలో భాగంగా అక్కడ టాటా టెక్నాలజీస్ సంస్థతో చర్చలు జరిపామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు ఉన్నా.. యువతలో నైపుణ్యం లేదని విషయం తమ దృష్టి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ వచ్చాక చదువుతో పాటు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు ఆలోచన చేశామని అన్నారు. మంత్రివర్గ భేటీలో చర్చించి ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటరలుగా మార్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూపాయి ఖర్చు లేకుండా మొత్తం టాటా సంస్థనే భరించిందని అన్నారు. ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ పొందిన 90 శాతం మందికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. త్వరలో మరో 53 ఏటీసీలను పెడుతున్నాయని స్పష్టం చేశారు.

### ఉద్యోగాలు రాక వ్యసనాలు..

నైపుణ్యం లేకుండా ఇంజినీరింగ్ పట్టా ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ యువతను పట్టించుకోకుండా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. యువతలో నైపుణ్యం ఉంటే దేశాలన్నీ మన మందు మోకరిల్లుతాయని కామెంట్ చేశారు. తలరాతలు మారలంటే చదువు ఒక్కటే మార్గమని.. అదరికీ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.

### గంజాయి కేసులు పెరుగుతున్నాయి..

స్కిలు లేకపోవడంతో యువతకు ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, గంజాయి కేసులు పెరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గంజాయ అలవాటు నుంచి అమ్మకందారులుగా మారుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ఐటీఐలో చదివితే అప్రంటీస్‌గా తీసుకునే వారని అన్నారు. ఇక నుంచి యువతను ఆర్టీసీలో అప్రంటీస్‌లుగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి ఏటీసీ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తామని.. ట్రైనింగ్ తీసుకునే విద్యార్థికి ప్రతినెలా రూ.2 వేలు ఇస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కోవర్టులు కొత్త వాస్తవమా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన సరిగా పనిచేయడం లేదని నలుగురైదుగురు కాంగ్రెస్ నేతలు తరుచూ ఢిల్లీ వచ్చి సోనియాగాంధీకి ఫిర్యాదు చేస్తూ ఉండేవారు. అప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండేది కనుక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆమెను కలుసుకునేందుకు నేతలు క్యూలు కట్టేవారు. ఒక రోజు సోనియాగాంధీ లోక్ సభలోనే ఒక వర్కింగ్ కమిటీ సభ్యుడితో మాట్లాడుతూ 'ఇదేమిటి? వైఎస్‌పై ఎప్పుడూ ఏవో ఫిర్యాదులు వస్తున్నాయి' అని అడిగారు. 'మేడమ్, మీ పక్కన మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, నేనూ కూర్చున్నాం. మన్మోహన్ సింగ్ ఎప్పుడూ ఎన్నికల్లో నెగ్గలేదు. చిదంబరం ఎంపీగా ఉన్న తమిళనాడులో కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలోకి రాలేదు. శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ మన పార్టీ కాదు. ప్రణబ్ ముఖర్జీ నాలాగే మొదటి సారి ఎన్నికల్లో గెలిచారు. మీరు యూపీ నుంచి గెలిచారు కాని యూపీలో మన పార్టీ లేదు. పార్టీ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతే, మరి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ మీద ఫిర్యాదులు వస్తే ఆయన అధికారం ఎలా చలాయించాలో మనం చెప్పగలమా..' అని ఆయన జవాబిచ్చారు. అందుకు సోనియా నిజమే.. అని నవ్వుతూ అంగీకరించారు. మరునాడు సెంట్రల్ హాలు గుండా వెళుతుండగా ఒక మాజీ ఎంపీ ఆమె వెంటపడి వైఎస్‌పై ఏవో ఫిర్యాదులు చేయబోతే గట్టిగా మందలించారు. 'మీకు ఇదే పనా?' అని అడిగారు. దీనితో ఆయన ఖంగుతిని వెళ్లిపోయారు. మొదట్లో వైఎస్ మాటిమాటికీ ఢిల్లీ వచ్చి రాష్ట్ర పరిణామాల గురించి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరు ఏ లేఖలు రాసినా, ఫిర్యాదులు చేసినా ఆయనను పిలిపించేవారు. కాని ఆయన క్రమంగా తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై పై చేయి సాధించారు. వారి ఎత్తులకు పై ఎత్తు వేసేవారు. అధిష్ఠానం వద్ద తన నిర్ణయాల గురించి గట్టిగా వాదించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును బలంగా వ్యతిరేకించేవారు. ఒక సందర్భంలో తాను రాజీనామా చేసి బెంగళూరు వెళిపోతానని చెప్పినట్లు సమాచారం. తొలి రోజుల్లో తాను అంతరాత్మగా వ్యవహరించే కేవీపీ రామచందర్‌రావుకు రాజ్యసభ టికెట్ ఇప్పించుకోలేకపోయారు. కాని క్రమంగా అధిష్ఠానంపై పట్టు సాధించిన తర్వాత కేవీపీకి టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. తన వర్గీయులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించుకోగలిగిన శక్తి ఆయన సంపాదించారు. కాంగ్రెస్ రాజకీయాలు అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారాయా? అధిష్ఠానం విన్నా, వినకపోయినా ఇప్పటికీ ఢిల్లీ వచ్చి నేతల్ని కలుసుకుని ఫిర్యాదులు చేసేవారు మాత్రం మారలేదు. సోనియాగాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిల నివేదికలకు ఎక్కువ విలువ ఇచ్చేవారు. వారు మేనేజ్ అవుతున్నారంటే మార్చేసేవారు. కాంగ్రెస్ దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో నిరంతరం అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతల హడావిడి ఎక్కువగా ఉండేది. ప్రతి పార్టీ ప్రధాన కార్యదర్శి చుట్టూ రాష్ట్రాల నేతలు తిరిగేవారు. టికెట్ కోసం ఢిల్లీలో నేతల చుట్టూ ఎలా తిరగాల్సి వచ్చేదో ఇటీవల మాజీ కాంగ్రెస్ నేత గల్లా అరుణకుమారి తన ఆత్మకథలో రాశారు. ఒక నాయకుడు తానిచ్చిన కాగితాలు క్రింద విసిరికొట్టారని చెప్పారు. రాష్ట్ర సీనియర్ నేతల అంతర్గత రాజకీయాలు తన పుస్తకంలో స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ వివిధ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన తర్వాత కూడా కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం పనిచేసే తీరు మాత్రం మారలేదు. కాంగ్రెస్ కూడా ఇప్పటి బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నట్లే లాగే వివిధ రాష్ట్రాల్లో తామే అధికారంలో ఉండాలని కోరుకునేది. 'బండి ముందుకు సాగాలంటే రెండు ఎద్దులు ఉండాలి. ఆ విధంగా కాక ఒకటి ఎద్దు, మరొకటి ఒంటె, గాడిద, కంచర గాడిదో అయితే బండి ముందుకు సాగదు..' అని రాజీవ్ గాంధీ స్వయంగా చెప్పారు. ఇటీవల రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశమైన తర్వాత తమ పార్టీలో సగం మంది నాయకులకు పైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అయితే రాహుల్‌గాంధీ చెప్పిందేమీ కొత్త విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉన్నది. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారంలో ఉన్న తమ ప్రత్యర్థి పార్టీతో అంటకాగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దిగ్విజయ్‌సింగ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో మధ్యప్రదేశ్‌లో చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఆయన సోదరుడితో సహా బీజేపీలో చేరారు. 'ఇదేమిటి సార్..' అని అడిగినప్పుడు 'మరి వారంతా ఎలా బతకాలి? అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేతలతో చేతులు కలపడం అనేది మామూలే. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఒక విజిల్ వేస్తే వారంతా మళ్లీ మా పార్టీలోకి వస్తారు చూడండి..' అని నవ్వారు. ఆయన చెప్పిన విధంగా అయిదేళ్ల తర్వాత మళ్లీ దిగ్విజయ్‌సింగ్ సోదరుడితో పాటు బీజేపీలో చేరిన అనేకమంది కాంగ్రెస్ నేతలు మళ్లీ స్వంత పార్టీలోకి వచ్చారు. అయితే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నప్పుడే ఏ విజిల్ అయినా పనిచేస్తుంది. గుజరాత్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీ ఇతర పార్టీల నేతల్ని ఎలా మచ్చిక చేసుకోవాలో, తన పార్టీని ఎలా విస్తరించాలో అన్న విషయంపై పట్టు సాధించారు. రాజకీయాల్లో అవసరాలు, ప్రయోజనాలు, ప్రలోభాలను అధిగమించి వ్యవహరించేవారు అరుదు. మొగల్స్, పోర్చుగీస్, డచ్, బ్రిటిష్ వారు దండయాత్రలు చేసి రాజ్యాలు కబళించినప్పుడు కూడా వారి అండకోసం స్థానిక రాజులు ప్రయత్నించిన

# రామగుండంలో ఆహార దోపిడీ..

# పర్యవేక్షణ లేని టిఫిన్ సెంటర్ల దౌర్జన్యం!

రామగుండం ప్రాంతంలో టిఫిన్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నా, నాణ్యమైన ఆహారం ప్రజలకు అందని దుస్థితి నెలకొంది. అధిక ధరలకు, తక్కువ నాణ్యతతో, అస్వచ్ఛతతో టిఫిన్లు అందిస్తున్న రోడ్డుపక్క టిఫిన్ సెంటర్లు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి. వ్యాపారం పెంచుకోవడమే లక్ష్యంగా టిఫిన్ సెంటర్ నిర్వాహకులు కేవలం ధనార్జనపైనే దృష్టి సారించి, శుద్ధి, రుచి, పోషకతల్ని పక్కన పెట్టారు. పునరావృతంగా ఉపయోగించే నూనెలు, శుభ్రత లేని వంటగదులు, వాడిపోయిన ప్లేట్లు ఇవన్నీ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారాయి. ఇక దీనిపై స్థానిక ఆహార భద్రత అధికారుల స్పందన లేకపోవడమే మరో పెద్ద సమస్యగా నిలుస్తోంది. అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఈ దోపిడీ రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రజలు నిత్యం తినే ఆహారం విషంగా మారుతోంది. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన వారు మూగవేషం వేసుకున్నారా? పట్టణ అభివృద్ధిలో భాగంగా టిఫిన్ సెంటర్ల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అస్వచ్ఛమైన టిఫిన్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇన్ఫోసిస్ వర్క్ ఫ్రమ్ హోమ్

# : కొత్త రూల్‌పై కన్ఫ్యూజన్..




దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఇటీవల వర్క్ ఫ్రమ్ హోమ్ .. ఆఫీస్ హాజరుకు సంబంధించిన కొత్త రూల్ జారీ చేసింది. తమ ఉద్యోగులు నెలలో కనీసం 10 రోజులు ఆఫీసుకు హాజరుకావాలని కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు అవసరమయ్యే ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారు. దీనికి సంబంధించి ఇన్ఫోసిస్ స్పష్టత ఇచ్చింది.

### ఉద్యోగుల్లో గందరగోళం

ఒక ఉద్యోగి నెలలో కనీసం 10 రోజులు ఆఫీసు నుండి పనిచేయకపోతే "సిస్టమ్ ఇంటర్వెన్షన్"కు దారితీస్తుందని కంపెనీ ప్రకటించింది. అయితే ఈ పదం వాడకం ఉద్యోగుల్లో ఆందోళనకు దారితీసింది. ఏదైనా అత్యవసర కారణం లేదా ఉన్నతాధికారుల అనుమతితో వర్క్ ఫ్రమ్ హోమ్ తీసుకుంటే, అది యాప్‌లో నమోదు కాకపోతే తమ సెలవు కోతకు గురవుతుందని ఉద్యోగులు ఆందోళన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంప్లాయీ యాప్ పై స్పష్టత వచ్చింది.

### మేనేజర్ అప్రూవల్ తప్పనిసరి

ఇన్ఫోసిస్ ఉద్యోగులు తమ హాజరును యాప్‌లో నమోదు చేస్తారు. వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌లను ఈ యాప్ ఇకపై నేరుగా ఆమోదించదు. ఉద్యోగులు తప్పనిసరిగా తమ కార్యాలయంలో నెలకు 10 రోజులు హాజరు పంచ్ చేయాల్సి ఉంటుందని ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను ఉటంకిస్తూ ఎకనమిక్స్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఒక నెలలో అందుబాటులో ఉన్న మొత్తం వర్క్ ఫ్రమ్ హోమ్ రోజుల సంఖ్య, ఇప్పటికే ఉపయోగించిన రోజులు, అందుబాటులో ఉన్న రోజులను యాప్ చూపిస్తుంది. అదనపు డబ్ల్యూఎఫ్‌హెచ్ రోజులను మినహాయింపుగా చూపిస్తామని, వాటిని క్రమబద్ధీకరించడానికి ఉద్యోగి తన మేనేజర్‌కు అప్రూవల్ రిక్వెస్ట్‌ను సమర్పించాల్సి ఉంటుందని యాప్‌లో అప్డేట్ చెబుతోంది. దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో సుమారు 3,23,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌ను ఆమోదించే లేదా తిరస్కరించే విచక్షణను మేనేజర్లకు ఇవ్వడంపైనా ఉద్యోగులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.


### అమల్లోకి కొత్త హైబ్రిడ్ విధానం

ఇన్ఫోసిస్ కొత్త హైబ్రిడ్ విధానం మార్చి 10 నుంచి అమల్లోకి వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం దరఖాస్తు చేసుకునే రోజుల సంఖ్యను పరిమితం చేస్తున్నట్లు, నెలలో కనీసం 10 రోజులు లేదా వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఆఫీసు నుండి పనిచేయాలని కంపెనీ ఫంక్షనల్ హెడ్స్ గత వారం ఒక ఇ-మెయిల్లో ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కమ్యూనికేషన్ జాబ్ లెవల్ 5 (%జీూ%5) అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులకు వర్తిస్తుంది.

# దేశంలో టెలికాం యూజర్ల సంఖ్య ఎంతో తెలుసా..

## ట్రాయ్ డిసెంబర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: దేశీయంగా డిసెంబర్‌లో మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య గతంలో కంటే స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరింది. నవంబర్‌లో ఇది 118.71 కోట్లుగా నమోదైంది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం ఇటు మొబైల్, అటు ఫిక్స్‌డ్ లైన్ విభాగాల్లో జియో పెద్ద సంఖ్యలో కొత్త యూజర్లను దక్కించుకుంది. వైర్‌లెస్ యూజర్ల విభాగంలో, రిలయన్స్ జియోకి నికరంగా 39.06 లక్షలు, భారతి ఎయిర్‌టెల్‌కు 10.33 లక్షల మంది కొత్తగా జత కాగా వొడాఫోన్ 17.15 లక్షల మందిని కోల్పోయింది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వరుసగా 3.16 లక్షలు, 8.96 లక్షల మంది సబ్‌స్క్రయిబర్స్‌ను కోల్పోయాయి. ఈ విభాగంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా 91.92 శాతంగా ఉండగా, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వాటా కేవలం 8.08 శాతంగా ఉంది. మరోవైపు, వైర్‌లైన్ యూజర్ల సంఖ్య నవంబర్‌లో 3.85 కోట్ల నుంచి డిసెంబర్‌లో 3.92 కోట్లకు చేరింది. జియోకి 6.56 లక్షల మంది, భారతి ఎయిర్‌టెల్‌కు 1.62 లక్షలు, టాటా టెలీకి 9,278 మంది యూజర్లు జతయ్యారు. బీఎస్ఎన్ఎల్ ఏకంగా 33,306 యూజర్లను, ఎంటీఎన్ఎల్ 14,054 మంది సబ్‌స్క్రయిబర్స్‌ను కోల్పోయాయి.



### బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు 94.49 కోట్లు..

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు నవంబర్‌లో 94.47 కోట్లుగా ఉండగా, డిసెంబర్‌లో 94.49 కోట్లకు చేరింది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ సబ్‌స్క్రయిబర్స్ 47.65 కోట్లుగా, భారతి ఎయిర్‌టెల్ యూజర్లు 28.93 కోట్లు, వొడాఫోన్ ఐడియా 12.63 కోట్లు, భారత్ సంచార్ నిగమ్ 3.53 కోట్లు, ఎట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ యూజర్లు 22.7 లక్షల మంది ఉన్నారు. బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్లో 50.43 శాతం వాటాతో జియో అగ్రస్థానంలో ఉండగా, భారతి ఎయిర్‌టెల్ (30.61 శాతం), వొడాఫోన్ ఐడియా (13.37 శాతం) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్.. స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం

శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను భారతదేశంలో ప్రవేశపెట్టడానికి రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ సహకారం డిజిటల్ అంతరాన్ని పూడ్చడంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల, సరైన డిజిటల్ కనెక్టివిటీలేని ప్రాంతాల్లో కమ్యునికేషన్ సేవలను అందించేందుకు తోడ్పడుతుందని నమ్ముతున్నారు. ఇప్పటికే ఎయిర్‌టెల్ కూడా దేశంలోని తన వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కావాలంటే రెగ్యులేటరీ అనుమతులు అవసరమవుతాయి. అందుకోసం కంపెనీ ట్రాయ్ వద్ద అనుమతులకు అవసరమైన పత్రాలు దాఖలు చేసింది. దీనిపై తుని నిర్ణయం వెలువడకుముందే దేశీయ టెలికాం కంపెనీలు స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం దేశంలోని అన్ని ప్రాంతాల్లోని కస్టమర్లకు మెరుగైన కనెక్టివిటీని అందించేందుకు చేస్తున్న కృషిని హైలైట్ చేస్తుంది. జియో ఫైబర్, జియోఎయిర్ ఫైబర్ వంటి ప్రస్తుత బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను స్టార్‌లింక్ భర్తీ చేయనుంది. సాంప్రదాయ ఫైబర్ నెట్‌వర్క్‌లు విస్తరించే అవకాశం ఉన్న ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృతమైన రిటైల్ నెట్‌వర్క్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జియో యోచిస్తోంది. అందుకు అవసరమైన ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్, సర్వీస్ అవసరాలకు అనుగుణంగా కస్టమర్ సపోర్ట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తుంది. వినియోగదారులకు సరసమైన, విశ్వసనీయమైన బ్రాండ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు కంపెనీ పేర్కొంది. రిలయన్స్ జియో గ్రూప్ సీఈఓ మాథ్యూ వోమెన్ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ..'జియో బ్రాండ్‌బ్యాండ్ ఎకోసిస్టమ్‌లో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా కనెక్టివిటీనీ విస్తరిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుగంలో హై-స్పీడ్ బ్రాండ్‌బ్యాండ్ అవకాశాలను పెంచుతున్నాం' అన్నారు. స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్, సీఓఓ గ్విన్ షాట్వెల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతదేశ డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి జియోతో కలిసి పనిచేయడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు.

### ఇదీ చదవండి: ఎస్‌బీఐ యూపీఐ సేవల్లో అంతరాయం

### షరతులకు అంగీకారం

దేశంలో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు సంబంధించిన షరతులను స్టార్‌లింక్ అధికారికంగా ఇప్పటికే అంగీకరించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్ పొందడానికి భారత ప్రభుత్వం విధించిన నియమాలకు కట్టుబడి ఉంటానని తెలిపింది. స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశించేందుకు ఇది కీలక పరిణామమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలోని మారుమూల ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించాలని స్టార్‌లింక్ ఎప్పటినుంచో యోచిస్తోంది.

### యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేసేలా..

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ మొత్తం యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఈ సమాచారాన్ని నిర్ధారించుకోవాలి. దీనికి స్టార్‌లింగ్ అంగీకరించింది. అయితే ఇటీవల టెలికమ్యూనికేషన్స్ విభాగానికి (%ణశీ%) రాసిన లేఖలో స్టార్‌లింక్ కొన్ని షరతులను సడలించాలని అభ్యర్థించింది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత కాలక్రమేణా వాటిని పాటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం కీలకం కానుంది.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం- 28 - సెప్టెంబర్ - 2025

# జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా ఓడూరు ఉజ్వలరెడ్డి.



వరదయ్యపాలెం (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నేత ఓడూరు ఉజ్వలరెడ్డిని జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి తాడేపల్లి కేంద్ర కార్యాలయం పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగినట్లు అందులో పేర్కొంది ఈ నియామకం పట్ల ఉజ్వలరెడ్డి మాట్లాడుతూ మొదటగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అలాగే వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి గారికి తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి గారికి తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల గురుమూర్తి గారికి సత్యవేడు వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ గారికి అలాగే నియోజకవర్గ వైసీపీ శ్రేణులు అందరికీ ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకం ద్వారా వైసిపిని విజయతీరాలకు చేర్చడంలో శక్తివంతం లేకుండా కృషి చేస్తానన్నారు.

# కూటమి ప్రభుత్వం లో ఇబ్బంది పడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయవచ్చు






కడప (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : కూటమి ప్రభుత్వంలో ఇబ్బంది పడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయవచ్చునని నాయకుడు జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధ , మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, కడప పార్లమెంట్ పరిశీలకుడు అజయ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకుడు సురేష్ బాబు, కడప మేయర్ ముంతాజ్ బేగం శనివారం కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి పదహారు నెలల్లో ప్రజలకు మేలు చేయలేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో బీహార్ ను మించిపోయింది. వైకాపా నేతలు కార్యకర్తలపై దొంగ కేసులు పెడుతున్నారు. పాత కేసులు తెరపైకి తెచ్చి జైల్లో పెడుతున్నారన్నారు. దొంగ కేసులతో రాక్షసానందం పొందుతున్నారు తప్పుడు కేసులపై హైకోర్టు వార్నింగ్ ఇచ్చిన వారికి బుద్ధి రాలేదన్నారు. హైకోర్టు వార్నింగ్ ఇచ్చినా పోలీసుల్లో మార్పు రాలేదు ఇబ్బంది పడిన కార్యకర్తలు, నేతలకు భరోసా ఇచ్చేందుకు డిజిటల్ బుక్ తయారు చేశారన్నారు. ఈ యాప్ లో ఏ రోజు సంఘటన ఆరోజే యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ప్రతి సామాన్య ప్రజలు డిజిటల్ బుక్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అన్యాయం ఎక్కడ జరిగిన అప్లోడ్ చేయాలని కోరారు. ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలే ఉంటుందని అధికారులు గుర్తు పెట్టుకోవాలి. నాయకుల మెప్పు కోసం ఇబ్బంది పెడితే మూల్యం చెల్లించుకుంటారన్నారు.

# కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

## మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి



కడప (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గ్రామ పొలం సర్వే నెంబరు 791/1%ూ% లో గతంలో వెంచర్ వేశారు. ఆ వెంచర్ లో ఉన్న గుణాధి ఇంటి స్థలం 0.2.56 సెంట్లు స్థలాన్ని షేక్ మక్బూల్ భాష భార్య షేక్ కల్లి మునిషా ఎనిమిది లక్షల రూపాయలు వెచ్చించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కానీ స్థానికంగా ఉన్న అడవి వెంకటసుబ్బయ్య వచ్చి ఆ గుణాధిని తొలగించారని మైనార్టీ రైట్స్ పురం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ షేక్ కలీమ్,మునిసా లు పై విషయం పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు కూడా చేశారన్నారు. చింతకొమ్మదిన్నె ఎమ్మార్వో దానికి గతంలో ఎండాస్మెంట్ కూడా ఇచ్చారన్నారు. కానీ అది చుక్కల భూమిగా ఎండార్స్మెంట్ ఇవ్వడంతో సమస్య పరిష్కారం కాలేదన్నారు. మరొక్కసారి కడప ఎస్పీ కి ఫిర్యాదు చేయగా సంబంధిత చింత కొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ కు పంపించడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు ఎమ్మార్వో దగ్గర నుండి ఎండాస్మెంట్ తీసుకొని రండి అక్రమదారులపై కేసులు నమోదు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మార్వో దగ్గరికి ఎండాస్మెంట్ కొరకు పలుమార్లు తిరుగుతున్న పట్టించుకోవడం లేదని. భూ కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారని పైగా సలహాలు కూడా ఇస్తున్నారన్నారు. మేము పోలీసు అధికారులకు పంపిస్తాం మీకేంటి తొందరని కాలయాపన చేస్తున్నారన్నారు. కానీ మాకు స్థలాన్ని అమ్మిన నాగమల్లేశ్వరి విదేశాలకు వెళ్లిపోయే ప్రమాదం ఉందని కడప ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేసినామన్నారు. చింతకొమ్మదిన్నె ఎమ్మార్వో ఎండార్స్మెంట్ ఇస్తే కబ్జాదారులపై కేసు నమోదు అవుతుందని. కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. కావున పై అధికారులు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేస్తారని కోరుతున్నామన్నారు. ఆలా జరగక పోతే న్యాయం జరిగే వరకూ చట్టపరమైన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ కలీ మున్నీసా, షేక్ మక్బూల్ బాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత ఉపకరణాలు పంపిణీకి రణస్థలం లో వైద్య నిర్ధారణ శిబిరం



రణస్థలం (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : విభిన్న ప్రతిభావంతులైన 6-18 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు అందించేందుకు మండలకేంద్రంలో రణస్థలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య నిర్ధారణ శిబిరాన్ని జిల్లా సమగ్ర శిక్ష మరియు ఎ ఎల్ ఐ ఎం సి ఒ సంస్థ ఆధ్వర్యంలో సమగ్రశిక్ష అధికారుల పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. రణస్థలం మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాదరావు వారి అధ్యక్షతన నిర్వహించే ఈ శిబిరంలో జిల్లా సమగ్రశిక్ష ఏపిసి శశిభూషణరావు మాట్లాడుతూ జిల్లాలో 5931 మంది ని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించటం జరిగిందన్నారు. వీరికి ప్రతి ఒక్కరికి ఆరు వేల రూపాయలు చొప్పున వారి ఖాతాల్లో జమచేయటం జరుగుతుందన్నారు. ఈ విద్యార్థులు కు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు వైద్యనిర్ధారణ నిమిత్తం ఈ శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు మాట్లాడుతూ ఈ వైద్య నిర్ధారణ శిబిరంలో గుర్తించిన వారికి అవసరమగు ఉపకరణాలు త్వరలో పంపిణీ చేయటం జరుగుతుందన్నారు, ట్రై సైకిళ్లు,వీల్ కుర్చీలు, వినికిడి యంత్రములు వాకింగ్ స్టిక్, రోలేటర్, ఎం ఆర్ కిట్సు, తదితర పరికరాలు పంపిణీ చెయ్యటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి త్రినదరావు మాట్లాడుతూ ఈ నిర్ధారణ శిబిరంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను నిర్ధారించి గుర్తించిన వారికి అత్యంత విలువైన ఉపకరణాలు అందించటం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు బి. రమణయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష వారి ఆర్థిక సౌజన్యంతో భారత కృత్రిమ అవయవాలు సంస్థ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రణస్థలం వేదికగా వైకల్య నిర్ధారణ ఉచిత ఉపకరణముల పంపిణీ కి ఈ వైద్య నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అత్యంత నాణ్యమైన ఈ ఉపకరణాలను ఉపయోగించుకొని సాధారణ విద్యార్థుల వలె అన్నిరంగాలలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఐ ఈ కోఆర్డినేటర్ శ్రీమతి వెలమల ఉమా,రణస్థలం, లావేరు, ఎచ్చర్ల, జి - సిగడాం, మండల విద్యాశాఖాధికారులు ఏ.త్రినాదరావు, కె. పున్నయ్య, జి. శ్రీరాములు, జి.రాజకిషోర్, మురళీ కృష్ణ, ముళ్ళు శ్రీనివాసరావు, ఐ ఈ ఆర్ పి లు,ఎం. బాలరాజు, ఎం.రూపాదేవి, జి. మాధురి, ఎం బి హేజరాజ్, కె.అరుణకుమారి, ఎస్. రమణ,టి కె.రిషినా, సి హెచ్.మాధురి విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై అవగాహన కలిగించండి.

## మున్సిపల్ కమిషనర్ రాముడు






పులివెందుల (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సూపర్ . సూపర్ సేవింగ్స్ గురించి మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ ఆఫీస్ నందు మెప్మ సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతం లో రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువుల పై 18/ శాతం గా ఉన్న %+.ూ.ు%. ఇప్పుడు 5/శాతం అయిందని ఈ విషయం ప్రజలందరికీ స్వయం సహాయక సంఘాలతో మీటింగులు పెట్టి తెలియ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పట్టణ సి. ఐ. సీతారామరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి,సారాయి, వంటి మత్తు పదార్థాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. సి.టి. వో.స్వరాజ్యం పట్టణ సి. ఐ.సీతారామి రెడ్డి మెప్మా సి. ఎమ్. ఎమ్.నాగలక్ష్మి ఇంకా మెప్మా ఆర్. పి.లు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ ప్రగతి పైన మరియు ఈ పంట నమోదు పైన రైతు సేవా సంఘం వారికి అవగాహన.



పులివెందుల (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : పులివెందుల ఎంపీడీవో ఆఫీసు నందు పులివెందుల లింగాల వేముల మండలాలలో పనిచేస్తున్నటువంటి రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఉద్యాన శాఖ ప్రగతి పైన మరియు ఈ పంట నమోదు పైన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ సతీష్ ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగినది. ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్పుకు సంబంధించి రైతు సేవా కేంద్రాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, 5 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతు సోదరులకు 100% రాయితీతో 2 లక్షల 18 వేల వరకు అలాగే చిన్న, సన్నకారు రైతులకు 90% సబ్సిడీతో రెండు లక్షల 18 వేల వరకు రాయితీ ఇవ్వడం జరుగు తుందని, ఐదు ఎకరాల నుండి 10 ఎకరాలు లోపు ఉన్న రైతు సోదరులకు 90% సబ్సిడీతో 3,46,000 వేల వరకు, పది ఎకరాల పైన ఉన్న రైతు సోదరులకు 50 శాతం రాయితీతో నాలుగు లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి సతీష్ మాట్లాడుతూ ఉద్యాన



శాఖలో కొత్తగా ఉద్యాన పంటలు నాటుకునే రైతు సోదరులకు దానిమ్మ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు వంటి పంటలకు రైతు లకు రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు రైతు సేవ కేంద్రం వారీగా ఈ పంట నమోదు యొక్క పురోగతిని రైతు సేవా కేంద్రం సహాయకులను అడిగి తెలుసుకోవడం జరిగినది. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అరటిలో సిగటోక ఆకు మచ్చ తెగులు కు చేపట్టవలసిన నివారణ చర్యలను రైతు సేవా కేంద్రం సిబ్బందికి వివరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఎమ్ఐ ఇంజనీర్ శ్రీనివాసులు , పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్య కారణమైన నిందితులను అరెస్టు చేయకపోవడం వెనుక ఉన్న మర్మం ఏమి

### అధికారులు సమాధానం చెప్పాలి

### అఖిలపక్షం డిమాండ్



కడప (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : సుబ్బిరెడ్డి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టి ఆయన ఆత్మహత్యకు కారణమైన నిందితులు లెక్కల రమణారెడ్డి మరికొందరుని అరెస్టు చేయకపోవడం వెనక ఉన్న మర్మం ఏమిటని, కడప నగరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏపీ హేతువాదుల సంఘం జిల్లా కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నాయకులు పోలీసు యంత్రాంగాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల సత్తార్ సిపిఐ( ఎమ్ఎల్) జిల్లా కార్యదర్శి ఓబయ్య మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామంలోని భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ని వేధించి ఆత్మహత్య చేసుకునేలాగా చేసిన నిందితులను కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని భీమటం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి అలాగే ఈ విషయాన్ని మైదుకూరు సిఐ దృష్టికి తీసుకెళ్లి పేద రైతు భూమిరెడ్డి సుబ్బిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు కలిసిన వారు చర్య తీసుకోపోవడంతో ఇదే విషయాన్ని అప్పటి ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇచ్చినా కూడా ఇప్పటికి 50 రోజులు అవుతున్న ఇంతవరకు వారిని అరెస్టు చేయకపోవడం, వారి పై చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఉన్న మర్మం ఏమిటని వారు ప్రశ్నించారు. నిందితులకు రాజకీయ, పలుకుబడి,ఆర్థిక బలం ఉంది కాబట్టి సుబ్బి రెడ్డి కుటుంబానికి అన్యాయం జరిగిందని పోలీసులు నిందితులకు మద్దతుగా నిలిచి భూమిరెడ్డి సుబ్బిరెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్నారని ఒక సాధారణ పేద రైతు చనిపోతే కనీసం ఏం జరిగింది అని రెవిన్యూ అధికారులు గాని పోలీసులు గాని విచారించి ప్రభుత్వానికి నివేదిక ఎందుకు పంపలేదని వారు ప్రశ్నించారు. సుబ్బిరెడ్డి వారి కుమారుడి మరణంతో వారి కుటుంబం ఆడవాళ్ళందరూ ఏ దిక్కు లేక రోడ్డుమీద అనాథలుగా మిగిలారని తెలిపారు. ఇంత జరిగినా కూడా స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం ఆ పేద కుటుంబానికి సహాయం చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఎమ్మెల్యే అండ తో ఇన్ని అరాచకాలు చేశారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్యకు కారకులైన లెక్కల రమణారెడ్డి మిగతా వారిపై చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలోకడప కలెక్టరేట్ వేదికగా నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో చేనేత అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున,ఎస్సీ ఎస్టీ వుమెన్ రేట్స్ ఫోరం రాయలసీమ కన్వీనర్ జీవీ రమణ, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి మధు, వైఎస్ఆర్సిపి రైతు సంఘం నగర అధ్యక్షులు అశోక్ రెడ్డి, లోక్ సత్తా జిల్లా కార్యదర్శి దేవర కృష్ణ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి అంజి, ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు, ఆర్ ఎస్ యు నగర అధ్యక్షులు గురు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అస్తవ్యస్తంగా స్మార్ట్ కార్డుల పంపిణీ...



పులివెందుల (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : పులివెందులలోనిసచివాలయాల వద్ద పడికాపులు కాస్తున్న లబ్ధిదారులు. స్మార్ట్ కార్డులు పంపిణీ విషయంలో సచివాలయ సిబ్బందికే ఎవరి కార్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి... సమాచారం అడిగితే ప్రజలపై విసుకుంటున్న సచివాలయ సిబ్బంది... సచివాలయల చుట్టూ ప్రజలను తిప్పుకుంటున్న సిబ్బంది. ప్రజలు పనులు మానుకొనిసచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారని దీనికి వెంటనే పరిష్కారం చూపాలని కోరుకున్నారు

# వెలమవారిపల్లిగ్రామంలో స్మార్ట్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో.



పులివెందుల (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని వెలమవారిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజలకు కార్డ్స్ అందజేసిన పులివెందుల ఆర్డీవో పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన పులివెందుల పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షులు మద్దురు వెంకటరామిరెడ్డి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, త్వరితగతిన రేషన్ సరుకులు పొందే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలందరికీ అండగా ఉంటుంది.లి ఈ



సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, ప్రజలకు నా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రంగనాయకులు, సహదేవరెడ్డి, పుల్లయ్య, రోశన్ నాయుడు, నారాయణ, భార్గవ,పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డిపులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమ వారిపల్లి గ్రామ ప్రజలు ,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మాదక ద్రవ్యాల నివారణ

### మహిళలపై నేరాలను అరికట్టేందుకు ,మహిళలలో అవగాహన పెంపొందించాలి.

### ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి





కమలాపురం (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : కమలాపురం మండల సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి హాజరు అయ్యారు.. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, సూపర్ జిఎస్టీ2.0 - సూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంచాలి. మాదక ద్రవ్యాల నివారణ మహిళలపై నేరాలను అరికట్టేందుకు ,మహిళలలో అవగాహన పెంపోందించాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మాదక ద్రవ్యాల నియంత్రణ, మహిళలపై నేరాలను అరికట్టడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, కమలాపురం మండల సమాఖ్య పరిధిలోని 7గ్రామసమాఖ్యలలోని, 695 డ్వాక్రా సంఘాలలోని సభ్యులకు అత్యవసర మహాసభలు ఏర్పాటు చేసి, "సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్" పై నెల రోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలు,



మాదక ద్రవ్యాల నియంత్రణ, మహిళలపై నేరాలను గురించి స్వయం సహాయక సంఘ సంఘ సభ్యులందరికి, మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటింటికి వెళ్ళి జిఎస్టీ తగ్గింపు వలన సేవింగ్స్ గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని,విఓఏ లను, సిసి లను, ఎపియం ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ కార్యక్రమాలషెడ్యూలును తెలియజేసారు క్లుప్తంగా తెలియజేసారు. ఆ మేరకు పోస్టర్లు తయారు చేసి సచివాలయాలు, గ్రామ, మండలాల వారీగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళా పోలీసులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పంచాయతీ సెక్రెటరీలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ రోషన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణతో పాటు, మహిళలపై నేరాలను అరికట్టడం, మహిళలకు భద్రత కల్పించడం పై మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల గురించి,మహిళలపై నేరాలను, మత్తుపదార్థాలను, గంజాయిని పూర్తి స్థాయిలో నివారించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి పూర్తి గా వివరించారు. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఎపియం, సిసి లు, విఓఏ లు,ఇసి మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నాన్ వెజ్ అమ్మకాలు నిషేధం



(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని నాన్ వెజ్ అమ్మకాలు పూర్తిగా నిషేధమని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ రాముడు పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు అక్టోబర్ రెండు న గాంధీ జయంతిని పురస్కరించుకుని పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని అన్ని జంతువధ శాలలు, మటన్, చికెన్, చేపలు దుకాణాలు, నాన్ వెజ్ టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, హోటల్లు తదితర దుకాణ సముదాయాలను తప్పనిసరిగా మూసివేయవలనని లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

# సూపర్ జి ఎస్ టి- సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించండి

(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : పురపాలక కమిషనర్ రాముడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సూపర్ జిఎస్టి. సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డి రాముడు, పులివెందుల అర్బన్ సీఐ సీతారామరెడ్డి, మున్సిపల్ ఆఫీస్ నందు మెప్మ సిబ్బంది అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో



రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువుల పై 18/ శాతం గా ఉన్న జిఎస్టి ఇప్పుడు 5/శాతం అయిందని ఈ విషయం ప్రజలందరికీ స్వయం సహాయక సంఘాలతో మీటింగులు పెట్టి తెలియ చేయాలని సూచించారు. పులివెందుల అర్బన్ సి. ఐ. సీతారామరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి,సారాయి, వంటి మత్తు పదార్థాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. సి.టి. వో.స్వరాజ్యం, మెప్మా సి. ఎమ్. ఎమ్.నాగలక్ష్మి ఇంకా మెప్మా ఆర్. పి.లు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డితో మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ సుధీకర్ రెడ్డి భేటీ



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : పులివెందుల వైకాపా నాయకులు వైయస్ భాస్కర్ రెడ్డి తో హైదరాబాదులో ఆయన నివాసం వద్ద శనివారం పులివెందుల మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానాల చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుంటూ పులివెందులకు సంబంధించి పలు రాజకీయ విషయాలను ఆయనతో చర్చించారు. వైయస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల వ్యాప్తంగా వైసిపి పార్టీ అభివృదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి పార్టీని నమ్ముకున్న వారికి ప్రతి ఒక్కరికి పార్టీ తరపున అండదండలు ఉంటాయని తెలియజేశారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా విస్తృత స్థాయి సమావేశం

వైసిపి పార్టీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా పని చేద్దాం

వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో పులివెందుల వైకాపా నాయకులు



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి పార్టీ సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా విస్తృత స్థాయి సమావేశలు నిర్వహించడం నిర్వహిస్తున్నామని రానున్న ఎన్నికలలో పార్టీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా వైకాపా శ్రేణులు పనిచేయాలని పుంగనూరులో నిర్వహించినటువంటి వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశానికి పులివెందుల వైసీపీ నాయకులు మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్ , వైకాపా పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప , నాగేళ్ల సాంబశివా రెడ్డి, లింగాల మండల అధ్యక్షులు బాబు రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఇతర వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీ శ్రేణులు తెలుపుతూ 2024 ఎన్నికల తరువాత వైసీపీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని,టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నేతలు, కార్య కర్తలపై జరుగుతున్న రాజకీయ దాడులపై, సూపర్ సిక్స్ పథకాల మోసాలు రైతులు పడుతున్న అవస్థలు పార్టీ శ్రేణులపై కూటమి సర్కార్ వేధింపులతో పలు అంశాలపై, ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను చర్చిస్తూ ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటు ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లడం, క్షేత్ర స్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతాని కృషి చేయాలని,ఎన్నికల్లో ఈవీఎంల వాడకంపై కూడా చర్చించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైసిపి నాయకులు చంద్రమౌళి, సంపత్, సర్వోత్తం, వివేక్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరి



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : రైతు సోదరులు తాము వేసిన పంటను ఈ క్రాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని ఉద్యాన వన శాఖ అధికారి సతీష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం వారి ఆధ్వర్యంలో పులివెందుల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పులివెందుల లింగాల వేముల మండలాలలో పనిచేస్తున్నటువంటి రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఉద్యాన శాఖ ప్రగతి పైన మరియు ఈ పంట నమోదు పైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారి సతీష్, ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్పుకు సంబంధించి రైతు సేవా కేంద్రాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, 5 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతు సోదరులకు 100% రాయితీతో 2 లక్షల 18 వేల వరకు అలాగే చిన్న, సన్నకారు రైతులకు 90% సబ్సిడీతో రెండు లక్షల 18 వేల వరకు రాయితీ ఇవ్వడం జరుగు తుందని, ఐదు ఎకరాల నుండి 10 ఎకరాలు లోపు ఉన్న రైతు సోదరులకు 90% సబ్సిడీతో 3,46,000 వేల వరకు, పది ఎకరాల పైన ఉన్న రైతు సోదరులకు 50 శాతం రాయితీతో నాలుగు లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అరటిలో సిగటోక ఆకు మచ్చ తెగులు కు చేపట్టవలసిన నివారణ చర్యలను రైతు సేవా కేంద్రం సిబ్బందికి వివరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఎమ్ఐ ఇంజనీర్ శ్రీనివాసులు , పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయంగా కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు

అన్నపూర్ణాదేవి అలంకారంలో వాసవి మాత



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : పులివెందుల పట్టణ పరిధిలో కమనీయంగా కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతుండగా ఆరవ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే గణపతి హెూమం నవగ్రహ హెూమాలు మరియు విశేష పూజల అనంతరం సాయంకాల సమయాన అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేయగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.


## పోషణ మాసోత్సవాలను పక్కగా నిర్వహించాలి

-సిడిపిఓ శ్రీదేవి



కూడేరు **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : పోషణ మాసోత్సవాలను అక్టోబర్ 16 వరకు షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలకు ఆదేశించారు. శనివారం కూడేరులో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. సిడిపిఓ శ్రీదేవి విచ్చేసి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు వారి ఎత్తుకు, వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని సూచించారు. మూడేళ్లలోపు చిన్నారులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపేలా అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలియజేశారు. ప్రీ స్కూల్ ఉదయం 9 గంటలనుండి నాలుగు గంటల వరకు నడపాలని విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. నూనె చక్కెర వాడకాన్ని తగ్గించుకునేలా అవగాహన కల్పించాలన్నారు లేదంటే ఊబకాయం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.. ఆరోగ్యమైన చిన్నారికి అనారోగ్యం బారిన పడిన చిన్నారికి మధ్య తేడాలు పోస్టర్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అపా ఐడి పిల్లలకు ఆధార్ ఐడి చేయించాలని ఆదేశించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు కార్యక్రమంలో సూపర్వైజర్ సురేఖ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతీదేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు




పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో ఆరవ రోజు అమ్మవారు పార్వతీదేవి దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వియుజ శుద్ధ పంచమి రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఆరవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం పార్వతీదేవి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కరించడమే పక్షిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ద్యేయం.

తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి




కదిలించే వార్త పులివెందుల సెప్టెంబర్27. ప్రభుత్వం ఏదైనా ప్రశ్నించి సమస్యల పరిష్కరించడమే పక్షిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ద్యేయం అని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి అన్నారు శాసనమండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉండడం రాయలసీమ జిల్లాలోని ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని మైసూరా రెడ్డి తెలిపారు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లో ఉన్నటువంటి సమస్యల్ని కాక రాయలసీమలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ సమస్యలను శాసనమండలిలో చైర్మన్ ద్వారా మంత్రులకు సమస్యలనుతెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తన గళాన్ని వినిపించడం చాలా ఆనందదాయకము ని తెలిపారు శాసనమండలిలో ముఖ్యమైన సమస్య లు అయినటువంటి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి పరిశ్రమలలో స్థానికులకే ఎక్కువ అవకాశాలు కల్పించాలని ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కొరకు వస్తున్నటువంటి వారిని తీసుకోకుండా స్థానిక నిరుద్యోగ యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని శాసనమండలి ద్వారా మంత్రులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలియజేయడం నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా జమ్మలమడుగు నియోజకవర్గంలోని రాజోలు రిజర్వాయర్ కు సంబంధించి భూ సమస్యల గురించి వివరించి తక్షణ పరిష్కారం చూపాలని రైతాంగం తరుపున ప్రభుత్వాన్ని కోరడం అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పరకామణి లో జరిగిన అవినీతి వెలుగులోకి తీసుకొచ్చి ఇప్పటి ప్రభుత్వం ద్వారా విచారణ జరిపి అవినీతిలో భాగము భాగస్వాములైనటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాష్ట్రంలో అన్ని గ్రామాలకు గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏ అతి తక్కువ వేతనంతో గ్రామ ప్రజలకు రెవెన్యూ అధికారులకు అతి దగ్గరగా ఉన్న వ్యక్తులు గ్రామని రెవెన్యూ సహాయకులు పని ఎక్కువ జీతం తక్కువ కావున వారి జీతాలు పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం అదేవిధంగా కడపల్ జిల్లాలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రారంభించడం ద్వారా విద్యార్థులు పడుతున్నటువంటి ఇబ్బందుల గురించి కేంద్ర ప్రభుత్వ అనుమతితో అదే విధంగా కాలేజీ సొంత భవనాలను నిర్మించి శాశ్వత పరిష్కార దిశగా పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రివర్యు లను శాసనమండలి ద్వారా కోరడం గత ప్రభుత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖలో జరిగినటువంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కడ అనుమతి లేకుండా విగ్రహాలను పెట్టడం తప్పు అయితే వాటికి పులివెందుల నియోజకవర్గం లో అయితే పాడా నిధుల క్రింద కొన్ని వందల కోట్ల రూపాయలను మునిసిపాలిటీలో సుందరీ కరణ పేరుతో దుర్వినియోగం చేయడం వాటిపైన సమగ్ర విచారణ జరిగి అదేవిధంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు వేతనాలు పదోన్నతి స్థానాలు సౌకర్యాలు అనేక అంశాల గురించి ప్రభుత్వం దృష్టి సాధించాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మెడికల్ కాలేజీ లను అసంపూర్తిగా ఉన్నందున వాటిని పూర్తి చేసి అన్ని సౌకర్యాలను కల్పించి ప్రారంభించాలని సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు అదే కాకుండా గత ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో జరిగిన అక్రమ ఆలు కాంట్రాక్టర్లతో అధికారులు లాలూచీపడి అవినీతికి పాల్పడ్డారని వాటిపైన సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు ఎల్లనూరు మండలాలలోని సాగు తాగు నీరు ఇవ్వాలని ఈ రెండు మండలాలు చిత్రావతికి ఎగువన ఉన్న మండలాలు కాబట్టి వాటి వాటికి గండికోట రిజర్వాయర్ నుండి పుట్లూరు చెరువుకు నీరు పంపాలని ప్రభుత్వాన్ని కోరి ఇవే కాకుండా రాయలసీమ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పై ఆయనకు అవగాహన ఉండడం వలన శాసనమండలి లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన స్వరంతో చైర్మన్ ద్వారా రాయలసీమలో ఉన్నటువంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కా రించి రాయలసీమ జిల్లాను రతనాలసీమగా మార్చడమే భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆశయం ఆకాంక్ష అని కడప పార్లమెంటు కార్యదర్శులు బొజ్జ మైసూరా రెడ్డి రెడ్డి అన్నారు

# యూత్ లో ఫాలోయింగ్ ఉన్న నాయకుడు వైయస్ అభినవ్ రెడ్డి

వైయస్ అభిషేక్ రెడ్డి స్థానంలోకి వైయస్ అభినవ్ రెడ్డి వచ్చేనా?

యువత ఆకాంక్షలను అభినవ్ రెడ్డి అందుకుంటాడన్న ఆలోచన

ప్రత్యక్ష రాజకీయాల్లోకి మూడవ తరం నాయకుడు అడుగుపెట్టేనా?





కదిలించే వార్త పులివెందుల అర్బన్: సెప్టెంబర్ 27 పులివెందుల రాజకీయాలలోకి మూడవ తరం వైయస్ అభినవ్ రెడ్డి పెట్టి ఆకాంక్షలను అందుకొని రాణిస్తాడన్న ఆలోచనలలో నాయకులు ఆలోచనలలో పడ్డారు. వైయస్ అభిషేక్ రెడ్డి ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంలో ఆయన స్థానంలోకి తమ్ముడు వైయస్ అభినవ్ రెడ్డి ప్రజా క్షేత్రంలోకి అడుగుపెడుతున్నట్లు తెలుస్తుంది. కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఇక్కడి రాజకీయాలలో ఒంటరిగా బిజీగా గడుపుతుండడంతో, స్థానికంగా ఉన్న నాయకులు కొంతమంది ఆయనను కలవలేక, స్థానిక నాయకుల, కార్యకర్తల సమస్యలను తీర్చేందుకు వైయస్ కుటుంబంలో ఇంకొక లీడర్ ఉంటే బాగుండేదని ప్రజలు చర్చించుకుంటున్న తరుణంలో వైయస్ అభినవ్ రెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నట్లు సమాచారం. గతంలో కూడా ఎన్నికలలో ఈయన ప్రచారంలో చురుగ్గా పాల్గొని యువతను ఆకట్టుకోగా, పులివెందులలో కూటమి నాయకులనుఎదుర్కోవడానికి వైఎస్ అభినవ్ రెడ్డిని రాజకీయాలలోకి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. వైయస్ అభినవరెడ్డి రాకకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా సిగ్నల్ ఇచ్చారని సమాచారం. వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు వారికి అండదండలుగా ఉండేందుకు వైఎస్ అభినవ్ రెడ్డిని రాజకీయాలలోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధపరుస్తున్నట్లు సమాచారం తెలుస్తోంది. వైయస్ అభినవ్ రెడ్డి కూడా దీనికి సూత్రపాయంగా సిద్ధంగా ఉన్నట్లు కూడా సమాచారం. ఇకపై కూటమి నాయకులను ఎదుర్కోవడానికి కథనరంగంలోకి దిగుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ హావా కొనసాగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.మొన్న జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి నాయకులు, బయటి జనంతో, పోలీసులతో భయపెట్టి దొంగ ఓట్లతో గెలిచారని, కార్యకర్తలను నాయకులను అక్రమ కేసులలో ఇరికించారని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నట్లు తెలుసుకున్న అధిష్టానం వైయస్ అభినవ్ రెడ్డిని కథన రంగంలోకి దించేందుకు సిద్ధమవుతుండడం తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ పులివెందులలో వైయస్ అవినాష్ రెడ్డికి అండగా వైఎస్ కుటుంబం నుండి ఇంకొక నాయకుడు ఉంటే బాగుంటుందన్న ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వైయస్ అభినవ్ రెడ్డి పేరు వినిపించడం తో కొంతమంది నాయకులు కార్యకర్తల్లో మాస్ లీడర్ బైటికి వస్తున్నాడని చర్చలు జరుగుతున్నాయి. వైయస్ మదనమోహన్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు ఉన్నప్పటికీ వారి వయస్సు రిత్యా వారు తిరిగే పరిస్థితుల్లో కనిపించలేదు. ఇలాంటి టైములో పులివెందులకు వైఎస్ కుటుంబం నుండి ఇంకొక నాయకుడు తెరపైకి వస్తున్నాడు అంటే అటు నాయకులలో, ఇటు కార్యకర్తలలో, యూత్ లీడర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం కనిపిస్తోంది. మరి వైయస్ అభినవ్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నాడో లేదో కాలమే సమాధానం చెబుతుందంటున్నారు.

## కూడేరులో లలితా దేవి అలంకరణలో సుంకులమ్మ దేవి



కూడేరు , **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆరవ రోజు శనివారం కూడేరు లోని సుంకులమ్మ దేవి ఆలయంలో సుంకులమ్మ అమ్మవారు లలితా దేవి అలంకరణలు భక్తులకు దర్శనమిచ్చారు అర్చకుడు భాస్కర్ శర్మ అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## విజన్ ఉన్న సిఎం సిబిఎన్ పర్యవేక్షణలో పని చేయటం మా అదృష్టం

ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ఈఆర్ గురుభక్తి



రణస్థలం **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : విజన్ ఉన్న మీ లాంటి సిఎం దగ్గర ఏం ఎల్ ఏ గా పనిచేయటం నా అదృష్టమంటూ శాసన సభలోఎచ్చెర్లశాసన సభ్యులు ఎన్ఈఆర్ మాట్లాడటం స్థానికంగా ఎన్ ఈ ఆర్ వినయ ప్రవర్తన పట్ల కూటమి నేతలు అభిమానులు హర్షధ్వనులు తిలకిస్తున్నారు. అపారమైన అనుభవం తో ఎంతో ముందుచూపుతో భావితరాల బంగారు భవిష్యత్తుకు నిరంతరం శ్రమిస్తూ స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తూ ప్రతీ ఒక్కరి హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సాధిస్తూ అభివృద్ధి వైపు మీరు అడుగులు వేస్తూ మీ బాటలో మమ్మల్ని అడుగులు వేయిస్తున్న మీ లాంటి విజన్ ఉన్న ముఖ్యమంత్రి పర్యవేక్షణలో శాసన సభ్యులుగా పనిచేసే భాగ్యం ఆ భగవంతుడు మాకు అనుగ్రహించటం మా పూర్వ జన్మ సుకృతం అంటూ శాసనసభ లో సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సమక్షంలో ఎన్ ఈ ఆర్ మాట్లాడటం ముఖ్యమంత్రి వారి అభిమానాన్ని అందుకోవటం మా ఎచ్చెర్ల ప్రజానీకం అదృష్టమంటూ క్షేత్ర స్థాయిలో కూటమి నాయకులు అభిమానులు హర్షధ్వనులు తిలకిస్తున్నారు.

## డా.బి.అర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందించిన గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది



జగ్గంపేట, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : రాష్ట్ర గ్రామ వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మెమోరాండం అందించే కార్యక్రమంలో భాగంగా, జగ్గంపేట లో డా. బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గండేపల్లి మరియు జగ్గంపేట సచివాలయ సిబ్బంది కలిసి మెమోరాండం అందించడం జరిగింది. కాకినాడ జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బి జాన్ క్రిస్టోఫర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతిసారీ ఇంటింటికీ తిరిగి విధులు నిర్వహించడం, క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురికావడంతో పాటు ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంటింటికీ తిరిగే పనుల నుంచి విముక్తి కల్పించాలని, ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, అన్ని విభాగాల వారీ ప్రమోషన్స్ ఛానెల్స్ ఏర్పాటుతోపాటు జిల్లాల వారీ సీనియారిటీ జాబితా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. విద్యార్హతల ఆధారంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధులు అప్పగించేలా అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఐక్య కార్యాచరణ సమితి గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన్యం వారి పాలెంలోకనుల పండగగా బోనాల ఉత్సవం



జగ్గంపేట, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : దేవీ నవరాత్రులు పురస్కరించుకుని క జగ్గంపేట మండలం, మన్యం వారి పాలెం గ్రామంలో శరన్నవరాత్రులు పురస్కరించుకుని పై వీధి రామాలయం వద్ద ఉన్న దుర్గా భవాని ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి 108 మంది కన్యలు బోనాలు సమర్పించారు. గత ఏడు సంవత్సరముల నుండి ఈ గ్రామంలో దేవీ నవరాత్రులలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆచారంగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో 108 మంది కన్యలతో పాటు మహిళలు అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి దుర్గ భవాని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన కోరిన కోరికల సిద్ధిస్తాయని, పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులలో ఈ బోనాల పండగ అంగరంగ వైభవంగా మన్యం వారి పాలెం గ్రామంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారి కి సమర్పించారు. మన్యవారిపాలెం గ్రామం ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల భక్తులు కూడా వచ్చి పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ధన సత్తమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు



జగ్గంపేట సెప్టెంబర్ 27, కదిలించే వార్త జగ్గంపేట శెట్టి బలిజిపేట శివారు పంట పొలాల్లో వెలసి ఉన్న శ్రీ ధన సత్తమ్మ అమ్మవారికి వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించారు. ముందుగా శెట్టిబలిజిపేటలోని రామకోవిల వద్ద వేంచేసి ఉన్న దేవి మండపం వద్ద మహిళలు పూజలు నిర్వహించి అక్కడ నుండి బోనాలు నెత్తిన పెట్టుకుని అమ్మవారి పూనకాలతో నాట్యాలు చేసుకుంటూ ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు త్రాగునీరు అందించేందుకు జగ్గంపేట కు చెందిన కీర్తిశేషులు కిల్లి రవికుమార్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కిల్లి భవాని శంకర్ భాగ్యలక్ష్మీ దంపతులు ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకును రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి వాటర్ ట్యాంక్ ప్రారంభించారు. సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య రైతులు జగ్గంపేట ప్రజలు ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం నిర్మించాలని ఈరోజు దసరా నవరాత్రుల పురస్కరించుకుని అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారని ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మంచినీ ట్యాంకు కిల్లి భవాని శంకర్ వారి తండ్రి పేరిట నిర్మించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, రీసు రమణ, గొర్రెల వీరబాబు, వాన శెట్టి తాతాజీ , సిమ్మ ముత్యాలు, వానశెట్టి గురయ్య, కొప్పు అర్జున్, కాకినాడ శ్రీను, వైభోగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ.. ఓ ఉన్మాది








అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరించాక మీడియాతో మాట్లాడిన అనంత వెంకటరామిరెడ్డి బాలకృష్ణ.. ఓ ఉన్మాది. అతడికి మతిస్థిమితం లేదు. ఉన్మాదంతో పాటు అహం నెత్తికెక్కడంతోనే బాలకృష్ణ వ్యాఖ్యలు బాలకృష్ణ పేరు ఇప్పటికే 'డిజిటల్ బుక్'లో నమోదైంది ప్రజాస్వామ్యంలో బాలకృష్ణ వంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు మూడు సార్లు ఎమ్మెల్యే, చంద్రబాబుకు వియ్యంకుడు, మంత్రి లోకేష్‌కు మామగా ఉన్న బాలకృష్ణ వ్యాఖ్యలు చేస్తే సభలో అందరూ చప్పట్లు కొట్టడం వారి పైత్యానికి పరాకాష్ట. బాలకృష్ణ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదు. దేవాలయం వంటి అసెంబ్లీలో కనీసం ఖండించకపోవడం బాధాకరం.

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

వైఎస్ జగన్ వ్యక్తిత్వం ఏంటో చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు. గతంలో సినీ పరిశ్రమపై చిన్నచూపు చూశారని వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేశారు. కానీ ఈ రోజు అవన్నీ అపద్ధాలని తేలిపోయింది. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు, మాజీ కేంద్రమంతి చిరంజీవి గతంలో ఏం జరిగిందో తన లేఖ ద్వారా తెలియజేశారు. ఇంతకంటే సాక్ష్యం కావాలా? బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ స్పందించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ అధికారం కోసం దాసోహమై చంద్రబాబు వెంట వెళ్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోను అమలు చేయాలన్న ఆలోచన పవన్ కళ్యాణ్‌తో పాటు చంద్రబాబుకు, బీజేపీకి లేదు. దీనిపై కూడా ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్‌లో మూడు పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

# 'అనంత'లో డిజిటల్ బుక్ ఆవిష్కరణ







అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి 'డిజిటల్ బుక్' ఆవిష్కరించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే 'డిజిటల్ బుక్' ఓపెన్ చేశామన్న అనంత వెంకటరామిరెడ్డి ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో, 29వ తేదీన మండల స్థాయిలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరణ ఉంటుంది : అనంత వెంకటరామిరెడ్డి

### అనంత కామెంట్స్ :

ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోంది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియా యాక్టివిస్ట్ సవీంద్రారెడ్డిపై అక్రమ కేసు పెట్టారు. చివరకు పోలీసుల తీరుపై మండిపడుతూ అక్రమ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇలాంటి ఘటన దేశంలో ఎక్కడా జరగలేదు. కేవలం ఏపీలో మాత్రమే జరిగింది. ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు. సిగ్గులేని ఈ ప్రభుత్వం అలాగే వెళ్తోంది. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీనే. అది మూడు నెలలైనా.. మూడేళ్ల తర్వాత అయినా వచ్చేది వైసీపీనే. ఈ రోజు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయం ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల మాటలు విని ముందుకెళ్తే భవిష్యత్‌లో ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెడతాం. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో బాధితులు ఎవరైనా సరే "డీబీ.డబ్ల్యూఈవైఎస్‌ఆర్‌సీపీ.కామ్" అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 040%-%49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి.

## మీ కోసం కాల్ సెంటర్

# 1100 సేవలను వినియోగించుకోండి

ఈనెల 29వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం,**(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 29వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : - ఈనెల 29వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు అడ్రస్ కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి దిశగా ఏపీ వెళ్తోంది

విజయవాడ దుర్గమ్మ దర్శనం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి అమ్మవారి దర్శనం

అమ్మవారి కృపాకటాక్షాలతో అనంతపురాన్ని అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపిస్తున్నారని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ దుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సన్నిహితులతో కలిసి శనివారం తెల్లవారుజామున శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

# ఘనంగా సిఐటియు జిల్లా మహాసభలు

### కార్మిక వర్గం ఐక్యతే సిఐటియు అజెండా

అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 27 : కార్మిక రాజ్యం స్థాపనతోనే సమాజానికి రక్షహక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గంపెట్టుబడిదారీ ప్రయివేటీకరణ విధానాలు ఉప సంహరించాలిసిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ఘనంగా ప్రారంభమైన సిఐటియు 11వ జిల్లా మహాసభలు సొసలిజాన్ని అనుసరిస్తే కార్మిక రాజ్యం స్థాపనతోనే సమాజానికి రక్షణ ఉంటుందని అది సాధించడమే లక్ష్యంగా కార్మిక వర్గం ముందుకు సాగాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. సిఐటియు 11వ జిల్లా మహాసభలు అనంతపురం జిల్లా కేంద్రంలోని సాయినగర్ ఆపిల్ ఫంక్షన్‌హాల్, కామెడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి అనంతపురం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు ఏజి.రాజమోహన్‌రెడ్డి ఆవిష్కరించి జోహార్లు అర్పించారు. అనంతరం సిఐటియు ఆఫీస్ బేరర్స్ ఎం.నాగమణి, సాకే నాగరాజు, శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ప్రతినిధుల సభ నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులకు సంతాప తీర్మాణాన్ని కమిటీ సభ్యులు గోపాల్ ప్రవేశపెట్టగా సభలో ప్రతినిధులు నివాళి అర్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు దేశంలో రాష్ట్రంలో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని ప్రభుత్వాలు ప్రపంచీకరన ఆర్థిక సరళీకరణ పెట్టుబడిదారి విధానాలు అమలు చేస్తూ కార్మికులు, శ్రామికులను వెట్టి చాకిరిలోకి నెట్టివేస్తూ శ్రమ దోపిడి చేయించేందుకు సిద్దమయ్యారని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కార్మికుల వ్యతిరేకులు




అన్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులను ప్రోత్సహించాల్సింది పోయి పెట్టుబడిదారులకు దాసోహం అయ్యేలా లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని తెలిపారు. శ్రమజీవులతోనే సమాజం మనుగడ సాగిస్తోందన్నారు. ప్రోత్సహించాల్సింది పోయి వారిని మరింత ఇబ్బందుల్లో నెట్టేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బ్రిటీష్ పాలనలో కూడా నిత్యావసర వస్తువులపై సుంకాలు వేయలేదని సంపన్నులకు మాత్రమే విధించే వారన్నారు. కానీ మోదీ ప్రభుత్వం నిత్యావసరాలపై పన్నులు విధించి ఇప్పుడు తగ్గిస్తోందన్నారు. పిపిపి విధానంతో పేదరికం లేకుండా చేస్తానంటూనే మరింత పేదరికంలోకి నెట్టివేసే విధానాలు అనుసరిస్తున్నాడని విమర్శించారు. అత్యంత ధనికుడైన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిలిచారన్నారు. కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. చేసిన పనికి తగ్గ వేతనం అందడం లేదన్నారు. ఇచ్చే వేతనాలు కూడా సకాలంలో నెల నెల ఇవ్వని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఆశాలు, అంగన్‌వాడీలు, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు కనీస సదుపాయాలు పొందుతున్నారంటే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నవే అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కార్మికులు పోరాడి నిలబెట్టారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా 13 గంటల పని విధానం అమలు చేయడానికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణించడం నష్టదాయకం అన్నారు. విధానం ఉప సంహరించుకోవాలన్నారు. 8 గంటల పని విధానం, కార్మికులకు కనీస వేతనాలు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్, ఉచిత విద్యా, వైద్యం అమలు తదితరవి సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిసెంబర్ 31, జనవరి 1,2,3,4 తేదిల్లో విశాఖపట్టణంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగనున్నాయని భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందిస్తామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడమే సిఐటియు ఏకైక లక్ష్యం అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయించడమే ధ్యేయం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో అనేక పోరాటాలు చేశామన్నారు. శ్రీరామిరెడ్డి, ఆశా, అంగన్‌వాడీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, ఉపాధి కూలీలు, ఆటో కార్మికుల సమస్యలపై పోరాడామన్నారు. శాశ్వత పనులకు శాశ్వత ప్రాతిపదికన కార్మికులను నియమించాలన్నారు. అలా కాకుండా తాత్కాలిక పద్ధతుల్లో కార్మికుల నియమించి వెట్టి చాకిరి చేయిస్తోందన్నారు. కార్మికుల హక్కుల సాధనకు భవిష్యత్ పోరాటాలకు రెండు రోజుల మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు మద్దతుగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాల రంగయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, ఆఫీస్ బేరర్స్ ఆర్‌వి.నాయుడు, మర్తుజా, వెంకటనారాయణ, గోపాల్, రామాంజినేయులు, రమాదేవి, శకుంతల, నాగభూషణ, జగన్‌మోహన్, శివప్రసాద్, నాగరాజు, శ్రీనివాసులు, సాకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యస్.ఆర్.సి.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమం




అనంతపురం**(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా, ప్రభుత్వం కార్యకర్తలపై బనాయిస్తున్న అక్రమ కేసులను, అన్యాయాలను డిజిటల్ బుక్ ద్వారా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని, పార్టీకోసం కష్టపడే కార్యకర్తకు జగనన్న అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ నగరపాలక సంస్థ మేయరు, డిప్యూటీ మేయర్లు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ వీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** అనంతపురంప్రధానకేంద్రంలోపాత ఆర్ డి ఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తలుపులకు వేసిన సీల్లను పరిశీలించిన అనంతరం సీల్ ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు ,వి. వి. ప్యాడ్ లు ఇతర ఎన్నికల సామాగ్రినిభద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి తిరిగి గోడౌన్ల తలుపులకు సీల్ చేయించారు. అనంతరం గౌడౌన్ తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ గదులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనుమతి లేనిదే గౌడౌన్ లోపలికి ఎవరిని కూడా అనుమతించరాదని సంబంధిత అధికారులను, సెక్యూరిటీ గార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను ప్రతి త్రైమాసానికి ఒకసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా, వర్షపు నీటి నిలువ తదితర అంశాలపై దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, రాజకీయ ప్రతినిధులు తెలుగుదేశం తరపున పవన్ కుమార్, బిజెపి ఈశ్వర ప్రసాద్, జనసేన కిరణ్ కుమార్, ఐ ఎన్ సి ఇమామ్ , సిపిఐ బాల రంగయ్యతదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

- : జీఎస్టీ తగ్గింపు వలన పలు వర్గాల ప్రజలకు చేకూరుతున్న లబ్దిపై విస్తృత అవగాహన కల్పించండి

- : టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, జడ్పీ సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీం బాషా, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సదరు జీఎస్టీ క్యాంపెయిన్ కు జిల్లా నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఉంటారన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో ఇతర శాఖల అధికారులతో కమర్షియల్ టాక్స్ అధికారులు సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జీఎస్టీపై మున్సిపల్, ఎంపీడీవోలతో సమన్వయంతో రోజువారిగా ప్రత్యేక టీంలతో ప్రతి అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిత షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఈ విషయమై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జెడ్పి సీఈఓని ఆదేశించారు. జీఎస్టీ అవగాహన కార్యక్రమాలపై జాయింట్ కలెక్టర్ రోజు వారిగా మానిటర్ చేయాలన్నారు. పంచాయతీ స్థాయిలో యాక్టివిటీలు బాగా చేయాలని డిపిఓని ఆదేశించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో కూడా జీఎస్టీకి సంబంధించిన యాక్టివిటీలను గురించి తెలియజేయాలన్నారు. జెసితో జెడ్పి సీఈఓ, డిపిఓలు సమన్వయం చేసుకొని రోజువారీ యాక్టివిటీలను చేపట్టడంపై దృష్టి సారించాలన్నారు. మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జీఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ అనంతపురం జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ అశోక్ రెడ్డి



అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** భారత ప్రభుత్వం పరిధిలో నడుస్తున్న అత్యంత ముఖ్యమైన నేషనల్ యూత్ కార్ప్స్ పథకం కింద మేరా యువ భారత్ జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ అనంతపురం నగర వాసి అశోక్ రెడ్డి ని భారత ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ కమిటీ మెంబర్ గా వారు రెండు సంవత్సరాలు పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ నా మీద విశ్వాసంతో జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ గా నాకు బాధ్యత ఇవ్వడం ముందుగా భారత ప్రభుత్వంకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అనేక సంక్షేమ పథకాలు వాలంటరీల ద్వారా ప్రజల్లోకి తీసుకెల్లెలా, ముఖ్యంగా యువతతో అనేక క్రీడా పోటీలు, క్రీడల ద్వారా యువతలో జాతీయ భావాలు పెంపొందించే విధంగా కృషి చేస్తానని అలాగే ముఖ్యంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి యువజన వ్యవహారాల క్రీడామంత్ర శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో ఉన్నటువంటి యువకులు అందరినీ సంగటితం చేసి యువకులందర్నీ కలిపి యూత్ క్లబ్స్ ఏర్పాటు చేసి, యువకులకి దేశ భక్తిపైన, క్రీడల పైన, జాతీయ దినోత్సవాలపైనా అలాగే, దేశ భద్రత పైన అవగాహనా కార్యక్రమంలు చేసి యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఇప్పటినుంచే వారికి అవగాహనా కల్పిస్తూ స్ఫూర్తిదాయకమైన,క్రమశిక్షణ కలిగిన లీడర్లుగా తయారు చేయడమే ఈ యొక్క యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క లక్ష్యం. కావున జీవితంలో ఒక లీడర్ గా ఎదగాలనుకున్నటువంటి యువకులు ఈ యొక్క అవకాశాలన్నిటినీ సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.

## సీఎం చంద్రబాబు కి నీటి ప్రాజెక్టు లకు, అభివృద్ధి పనులు కు నిధులు మంజూరు చేయాలని వినతి చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల నియోజకవర్గం,**(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని మిడ్ పెన్నారు ఆధునికీకరణ, జల్ జీవన్ మెషీన్ ని పునరుద్ధరించి నీటి ప్రాజెక్టు లకు, నియోజకవర్గంలో ఇతర అభివృద్ధి పనులు కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని



యల్లనూరు, పుట్లూరు మండలాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉంది. గండికోట - పుట్లూరు - సుబ్బరాయ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, జల్ జీవన్ మెషీన్ కింద పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ, నిధులు విడుదల చేస్తే నీటి సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు కి విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలు పై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, వీధిలైట్ల కోసం నిధులు కేటాయించకుండా తమ బిల్లులకే ప్రాధాన్యం ఇవ్వడం దుర్మార్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల నియోజకవర్గం,**(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా కూడా కొంతమంది వైసీపీ సర్పంచులు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండా, మొదటగా తమ బిల్లులు చెల్లించాలనే ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్యానికి, పేద కార్మికుల జీవనానికి తీవ్రమైన అన్యాయం. మన గ్రామాలను ప్రతిరోజూ ఉదయం లేవగానే పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పనిలో నిత్యం తలమునకలై పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు నెలల తరబడి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాయి. కొందరికి సంవత్సరం రోజుల నుంచి, మరికొందరికి 10 నెలల నుంచి వేతనాలు అందక, కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతున్నాయి. అదేవిధంగా, ప్రజల రక్షణకు, గ్రామాల అభివృద్ధికి అత్యవసరమైన వీధి లైట్లకు కూడా నిధులు కేటాయించకుండా, కేవలం తమ చేసిన పనులకే ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం హర్షణీయమైన విషయం కాదని గట్టిగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన ఆదేశాల ప్రకారం ముందుగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించి, వీధి లైట్లు వంటి అవసరాలకు నిధులు కేటాయించి, తరువాత మీరు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను క్లైమ్ చేసుకోవాలి. అయినా ఈ ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరించడం పంచాయతీ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే అవుతుంది. దసరా పండుగ వేళలో ఇలా చేయడం అనేది మంచి విధానం కాదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి త్యాగం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ప్రజల భద్రతకు అవసరమైన వీధి లైట్లు %-% వీటిని పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లులు మాత్రమే ముందుకు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గట్టిగా ఆదేశిస్తున్నాను. అలాగే, కొన్ని పత్రికల్లో అవాస్తవాలు ప్రచురిస్తున్నారు అనే విషయాన్ని కూడా గమనించాలి. కొంతమంది వైసీపీ నాయకులు బిల్లుల చెల్లింపు విషయంలో దుష్ప్రచారాలు కూడా చేస్తున్నారు, ప్రజలు వాస్తవాలు గ్రహించాలని తెలియజేస్తున్నాను, నిధులపై అంక్షలు పెట్టారని వార్తలు వస్తున్నాయి. కానీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారమే వారికి వేతనాలు ఇవ్వాలి, ఏ విధమైన అంక్షలు పెట్టలేదు అన్నారు"

# అసెంబ్లీ కమిటీ హాల్లో శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసన మండలి ఛైర్మన్ మోషేను రాజు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి జాయింట్ కమిటీల ప్రారంభ సమావేశంలో సభ్యులుతో కలిసి సబార్డినెట్ లేజిస్లేటివ్ సభ్యురాలు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.







శింగనమల నియోజకవర్గం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సూచనలు, సలహాలను సభ్యులు కు తెలియజేశారు. మొత్తం 9 కమిటీల సభ్యులు ప్రతి జిల్లాలో పర్యటించాలని సూచించారు. సదుపాయాలు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీబీ బీసీ సంక్షేమ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, మహిళా,శిశు,వృద్ధులు, దివ్యాంగులు, సబార్డినెట్ లేజిస్లేటివ్, గ్రంథాలయ, సభా నియమాల, తెలుగు భాష- సంకృతి, అభివృద్ధి, అర్జీల, నైతిక విలువల, విశేషాధికారాల, ప్రభుత్వ హామీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.డి.టి. యఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ కోసం "మరో పొలి కేక"

- మీడియాతో మాట్లాడిన యం.యం.డి.ఇమామ్




అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ నందు యం.ఆర్.పి.ఎస్. నాయకులు బి.సి.ఆర్ దాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో సేవ్ ఆర్.డి.టి. కు మద్దతుగా యఫ్.సి. ఆర్.ఏ. రెన్యువల్ చేయాలని డి.వి.యం.సి. సభ్యులు, ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాలతో దసరా పండుగ నేపథ్యంలో ప్రస్తుతానికి వాయిదా వేస్తూ దసరా పండుగ తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మరో సారి పెద్ద ఎత్తున పొలికేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అన్నారు. లక్షల మంది కుటుంబాలకు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన ఆర్.డి.టి సంస్థకు 14 మంది ఎమ్మెల్యేలు, 2 యం.పి.లు మద్దతుగా నిలవాల్సిన సమయం ఇది. ఒకవేళ యఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ కాకపోతే ప్రజా ప్రతినిధులు ప్రజా ఆగ్రహానికి గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు. అదేవిధంగా ఆర్.డి.టి. సంస్థ ద్వారా లబ్ది పొందిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు అందరూ ఈ పొలికేక కార్యక్రమానికి కలసి రావాలని త్వరలో మరో ప్రెస్ మీట్ ద్వారా పూర్తి వివరాలతో ముందుకు వస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వి.యం.సి. సభ్యులు బి.సి.ఆర్ దాస్, యం.ఆర్.పి.ఎస్. నాయకులు శేఖర్, శాంతకుమారి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తాను

మైనార్టీ సంక్షేమ అసెంబ్లీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న దగ్గుపాటి

అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో మైనార్టీలు మొదటి వరుసలో ఉన్నారని.. మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాల్సిన ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీలలోని సభ్యులతో శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, శాసన మండలి ఛైర్మన్ మోషన్ రాజులు సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన మైనార్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్ సభ్యులకు పలు కీలక అంశాలపై సూచనలు, సలహాలు ఇస్తూ దిశానిర్దేశ్యం చేశారు. కమిటీల సభ్యులు మీ ప్రాంతంతో పాటు ప్రతి జిల్లాలోనూ పర్యటించాలని.. మైనార్టీ వర్గాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. వారి స్థితిగతులపై నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల జనాభ అధిక సంఖ్యలో ఉందన్నారు. ఇక్కడ చాలా మంది నిరుపేదలు ఉన్నారని..వారికి కనీసం నివాస స్థలం, ఇళ్లు లేవన్నారు. మరికొందరు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా రుణాలు, ఆర్థికాభివృద్ధి తోడ్పాటునివ్వాలన్నారు. ఏం చేస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్న అంశాల గురించి క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకుంటామన్నారు. అన్ని అంశాలను గౌరవ శాసనసభ, శాసనమండలికి నివేదిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



# పి వి కే కే ఐటీ డిప్లొమా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే.




అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకెఐటి డిప్లొమా కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ఫ్రెషెర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ శ్రీ బి. బాలస్వామి, డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ టి .వెంకటేషులు, శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా శ్రీ పల్లె వెంకట కృష్ణ క్రిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా మున్సిపల్ కమీషనర్ శ్రీ బి . బాలస్వామి మాట్లాడుతూ తల్లి తండ్రులు ఉపాధ్యాయులు వీరే మన నిజమైన హీరోలు, ఏ రంగంలో అయినా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కష్టపడే గుణాన్ని అలవరచుకోవాలని, ప్లాస్టిక్ నిషేధం గురించి విద్యార్థులుకు తెలియచేసారు, అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ టి.వెంకటేషులు మాట్లాడుతూ విద్యార్థులుకు ర్యాగింగ్ , సైబర్ నేరగాళ్ళు , రోడ్ సేఫ్టీ గురించి తెలిపారు,, అలాగే పోటీ పరీక్షలలో కూడా పాల్గొనాలని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు, సంకల్ప బలం తో పాటు అంకిత భావాన్ని, స్వయం నియంత్రణను అలవరచుకోవాలని తెలియచేసారు . శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా శ్రీ పల్లె వెంకట కృష్ణక్రిషోర్ మాట్లాడుతూ పిల్లల క్రమశిక్షణ నైపుణ్యాలను అబినాదించారు విద్యార్థుల యొక్క అభివృద్ధికి మేము ఎల్లప్పుడు కృషి చేస్తాం అని తెలియజేశారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని దానికి తగినట్లుగా విద్యార్థులు భావవ్యక్తీకరణను అలవరుచుకోవాలని, మానసిక నైపుణ్యాన్ని పెంపొదించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడు పాజిటివ్ దృక్పథము కలిగి ఉండాలని, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవటం అలవరచుకోవాలని తెలిపారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు గురించి వివరించారు, విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని అలాగే పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని , విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటువారి యొక్క తల్లిదండులను సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్యక్రమాలు విద్యార్థుల సాంస్కృతిక ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిది శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, పివికేకే ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు శ్రీ బాలాజీ యం.బీ.ఏ. ప్రిన్సిపల్ డా. యం.సుబ్బారావు, పివికేకే ఐటి కళాశాల వైస్ ప్రిన్సిపల్ .దీప్తి జోర్డాన, పివికేకే ఐటి కళాశాల ఏ .ఓ డా. కే.మనోహర రెడ్డి డిప్లొమా అన్ని విభాగాధిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కార కార్యదక్షుడు ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి

రాయలసీమ సర్వతమ ముఖాభివృద్ధి

లక్ష్యంగా ఎమ్మెల్సీ అడుగులు

తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్

కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి



పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 27: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం మరియు రాయలసీమ సర్వతము ముఖాభివృద్ధి కోసం ఆలోచనలు చేసి అడుగులు వేస్తున్నది ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ శాసనమండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉండడం రాయలసీమ జిల్లాలోని ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని తెలుపుతూ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ సమస్యలే రాయలసీమలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ సమస్యలను శాసనమండలిలో చైర్మన్ ద్వారా మంత్రులకు సమస్యలనుతెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తన గళాన్ని వినిపించడంలో ముందుంటారని, శాసనమండలిలో ముఖ్యమైన సమస్యలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి పరిశ్రమలలో స్థానికులకే ఎక్కువ అవకాశాలు కల్పించాలని ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కొరకు వస్తున్నటువంటి వారిని తీసుకోకుండా స్థానిక నిరుద్యోగ యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని శాసనమండలి ద్వారా మంత్రులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలియజేయడం తో నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని రాజోలు రిజర్వాయర్ కు సంబంధించి భూ సమస్యల గురించి వివరించి తక్షణ పరిష్కారం చూపాలని రైతాంగం తరుపున ప్రభుత్వాన్ని కోరడం, తిరుమల తిరుపతి దేవస్థానంలో పరకామణి లో జరిగిన అవినీతి వెలుగులోకి తీసుకొచ్చి ఇప్పటి ప్రభుత్వం ద్వారా విచారణ జరిపి అవినీతిలో భాగస్వాములైనటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం సంతోషమన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏ అతి తక్కువ వేతనంతో గ్రామ ప్రజలకు రెవెన్యూ అధికారులకు అతి దగ్గరగా ఉన్న వ్యక్తులు గ్రామని రెవెన్యూ సహాయకులు పని ఎక్కువ జీతం తక్కువ కావున వారి జీతాలు పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, కడప జిల్లాలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రారంభించడం ద్వారా విద్యార్థులు పడుతున్నటువంటి ఇబ్బందుల గురించి కేంద్ర ప్రభుత్వ అనుమతితో అదే విధంగా కాలేజీ సొంత భవనాలను నిర్మించి శాశ్వత పరిష్కార దిశగా పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రిని శాసనమండలి ద్వారా కోరడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖలో జరిగినటువంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కడ అనుమతి లేకుండా విగ్రహాలను పెట్టడం తప్పు అయితే వాటికి పులివెందుల నియోజకవర్గం లో అయితే పాడా నిధుల క్రింద కొన్ని వందల కోట్ల రూపాయలను మునిసిపాలిటీలో సుందరీకరణ పేరుతో దుర్వినియోగం చేయడం వాటిపైన సమగ్ర విచారణ జరిపించాలని కోరడం, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల వేతనాలు పదోన్నతి స్థానాలు సౌకర్యాలు అనేక అంశాల గురించి ప్రభుత్వం దృష్టి సాధించాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మెడికల్ కాలేజీ లను అసంపూర్తిగా ఉన్నందున వాటిని పూర్తి చేసి అన్ని సౌకర్యాలను కల్పించి ప్రారంభించాలని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరారని, గత ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో జరిగిన అక్రమ కాంట్రాక్టర్లతో అధికారులు లాలూచీపడి అవినీతికి పాల్పడ్డారని వాటిపైన సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరడం, అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు ఎల్లనూరు మండలాలలోని సాగు తాగు నీరు ఇవ్వాలని, ఈ రెండు మండలాలు చిత్రావతికి ఎగువన ఉన్న మండలాలు కాబట్టి వాటికి గండికోట రిజర్వాయర్ నుండి పుట్లూరు చెరువుకు నీరు పంపాలని ప్రభుత్వాన్ని కోరి ఇవే కాకుండా రాయలసీమ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పై ఆయనకు అవగాహన ఉండడం వలన శాసనమండలి లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన స్వరంతో చైర్మన్ ద్వారా రాయలసీమలో ఉన్నటువంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారించి రాయలసీమ జిల్లాను రతనాలసీమగా మార్చడమే భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆశయం ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు.

## రాయలసీమ సరోతమ ముఖాభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్సీ అడుగులు

## తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం మరియు రాయలసీమ సర్వతము ముఖాభివృద్ధి కోసం ఆలోచనలు చేసి అడుగులు వేస్తున్నది ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శులు బొజ్జ మైసూరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ శాసనమండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉండడం రాయలసీమ జిల్లాలోని ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని తెలుపుతూ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ సమస్యలే రాయలసీమలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ సమస్యలను శాసనమండలిలో చైర్మన్ ద్వారా మంత్రులకు సమస్యలనుతెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తన గళాన్ని వినిపించడంలో ముందుంటారని, శాసనమండలిలో ముఖ్యమైన సమస్యలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి పరిశ్రమలలో స్థానికులకే ఎక్కువ అవకాశాలు కల్పించాలని ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కొరకు వస్తున్నటువంటి వారిని తీసుకోకుండా స్థానిక నిరుద్యోగ యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని శాసనమండలి ద్వారా మంత్రులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలియజేయడం తో నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని రాజోలు రిజర్వాయర్ కు సంబంధించి భూ సమస్యల గురించి వివరించి తక్షణ పరిష్కారం చూపాలని రైతాంగం తరుపున ప్రభుత్వాన్ని కోరడం, తిరుమల తిరుపతి దేవస్థానంలో పరకామణి లో జరిగిన అవినీతి వెలుగులోకి తీసుకొచ్చి ఇప్పటి ప్రభుత్వం ద్వారా విచారణ జరిపి అవినీతిలో భాగస్వాములైనటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం సంతోషమన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏ అతి తక్కువ వేతనంతో గ్రామ ప్రజలకు రెవెన్యూ అధికారులకు అతి దగ్గరగా ఉన్న వ్యక్తులు గ్రామని రెవెన్యూ సహాయకులు పని ఎక్కువ జీతం తక్కువ కావున వారి జీతాలు పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, కడప జిల్లాలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రారంభించడం ద్వారా విద్యార్థులు పడుతున్నటువంటి ఇబ్బందుల గురించి కేంద్ర ప్రభుత్వ అనుమతితో అదే విధంగా కాలేజీ సొంత భవనాలను నిర్మించి శాశ్వత పరిష్కార దిశగా పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రిని శాసనమండలి ద్వారా కోరడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖలో జరిగినటువంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కడ అనుమతి లేకుండా విగ్రహాలను పెట్టడం తప్పు అయితే వాటికి పులివెందుల నియోజకవర్గం లో అయితే పాడా నిధుల క్రింద కొన్ని వందల కోట్ల రూపాయలను మునిసిపాలిటీలో సుందరీకరణ పేరుతో దుర్వినియోగం చేయడం వాటిపైన సమగ్ర విచారణ జరిపించాలని కోరడం, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు వేతనాలు పదోన్నతి స్థానాలు సౌకర్యాలు అనేక అంశాల గురించి ప్రభుత్వం దృష్టి సాధించాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మెడికల్ కాలేజీ లను అసంపూర్తిగా ఉన్నందున వాటిని పూర్తి చేసి అన్ని సౌకర్యాలను కల్పించి ప్రారంభించాలని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరారని, గత ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో జరిగిన అక్రమ కాంట్రాక్టర్లతో అధికారులు లాలూచీపడి అవినీతికి పాల్పడ్డారని వాటిపైన సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరడం, అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు ఎల్లనూరు మండలాలలోని సాగు తాగు నీరు ఇవ్వాలని, ఈ రెండు మండలాలు చిత్రావతికి ఎగువన ఉన్న మండలాలు కాబట్టి వాటికి గండికోట రిజర్వాయర్ నుండి పుట్లూరు చెరువుకు నీరు పంపాలని ప్రభుత్వాన్ని కోరి ఇవే కాకుండా రాయలసీమ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పై ఆయనకు అవగాహన ఉండడం వలన శాసనమండలి లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన స్వరంతో చైర్మన్ ద్వారా రాయలసీమలో ఉన్నటువంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారించి రాయలసీమ జిల్లాను రతనాలసీమగా మార్చడమే భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆశయం ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు.

# "ఇల్లు కాపాడితేనే పండుగ సంతోషం నిలుస్తుంది"

దసరా పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ సూచనలు..




రాయచోటి, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** దసరా పండుగ అనగానే ప్రతి ఇంట్లో సంతోషం, వెలుగులు, పూజలు, బంధువుల కలయికతో సందడి మొదలవుతుంది. అయితే, ఇదే సమయం దొంగలకూ అవకాశాల సమయం అవుతుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ, వివరంగా సూచనలు చేశారు.

## ఎస్పీ సందేశం

పండుగలు అంటే కుటుంబం, బంధువులతో గడిపే మధురమైన సమయం. ఇంటి వెలుగులు, ఉత్సవ వాతావరణం మన అందరికీ ఆనందాన్ని ఇస్తుంది. కానీ ఈ సమయంలో మనం నిర్లక్ష్యం చేస్తే, దొంగలు ఆ ఆనందాన్ని చెడగొట్టే ప్రమాదం ఉంది. చాలాసార్లు ప్రజలు పండుగ ఉత్సాహంలో ఇంటిని వదిలి బంధువుల దగ్గరికి వెళ్తారు. అప్పుడు ఖాళీ ఇళ్ల దొంగలకు టార్గెట్ అవుతాయి. ఒక్క చిన్న జాగ్రత్త మరిచినా, అది పెద్ద నష్టానికి కారణమవుతుంది. తలుపులు సరిగా తాళం వేయకపోవడం, బయట తాళం వేసి వెళ్ళిపోవడం, విలువైన వస్తువులు ఇంట్లో వదిలేయడం %-% ఇవన్నీ దొంగలకు ఆహ్వానం పలికినట్టే. మీరు ఇంటి వద్ద లేకపోయినా, మీ ఇల్లు సురక్షితంగా ఉందన్న నమ్మకం మీకు ఉండాలి. ఆ నమ్మకం రావాలంటే ముందుగానే భద్రతా చర్యలు తీసుకోవాలి. ఇంట్లో సీసీ కెమెరాలు, అలార్మ్ సిస్టమ్స్, సెన్సార్ లైట్లు అమర్చండి. ఇవి దొంగలను భయపెడతాయి, పోలీసులు విచారణ చేయడానికీ సహాయపడతాయి. విలువైన వస్తువులు ఎప్పుడూ ఇంట్లో వదిలేయవద్దు. అవి తప్పనిసరిగా బ్యాంక్ లాకర్‌లో ఉంచాలి. నగలు, నగదు, ముఖ్య పత్రాలు ఇంట్లో ఉంటే దొంగలకే లాభం, మీకే నష్టం. గేట్లకు బయట తాళం వేసి వెళ్ళవద్దు. అది "ఇల్లు ఖాళీగా ఉంది" అని ప్రకటించినట్టే అవుతుంది. లోపల తాళం వేసుకోవాలి. పండుగ రోజుల్లో వాడల్లో, ఊర్లలో పరిచయం లేని వ్యక్తులు తిరుగుతుంటే జాగ్రత్తగా గమనించండి. వారు అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీరు ఊరికి వెళ్తున్నా, బంధువుల దగ్గరికి వెళ్తున్నా, ముందుగా మీ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి. పోలీసులు అదనపు పర్యవేక్షణ చేస్తారు. ఒక ఇంట్లో జరిగే చోరీ, ఆ కుటుంబానికే కాదు, చుట్టు పక్కల వారికీ కూడా భయాందోళన కలిగిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలి. పండుగ అనేది ఆనందం పంచుకునే సమయంబీ అది దొంగతనాలతో చెడిపోకూడదు. మీ జాగ్రత్తలే మీ ఇంటికి రక్షణ కవచం. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉంటేనే, సమాజం సంతోషంగా ఉంటుంది. అందరూ జాగ్రత్తలు పాటించి, సురక్షితంగా, ఆనందంగా దసరా పండుగ జరుపుకోవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."

ప్రజలకు సూచించిన ముఖ్య జాగ్రత్తలు.. ప్రధాన తలుపులు, వెనుక తలుపులు, కిటికీలు అన్నీ బలమైన తాళాలతో భద్రపరచాలి. బంగారు ఆభరణాలు, నగదు, ముఖ్య పత్రాలు బ్యాంక్ లాకర్‌లో ఉంచాలి. గేట్లకు బయట తాళం వేయొద్దు. ఇంటి ముందు, వెనుక భాగాల్లో సీసీ కెమెరాలు, అలార్మ్, సెన్సార్ లైట్లు అమర్చాలి. మీరు స్వగ్రామానికి లేదా బందువుల ఇండ్లకు వెల్లుతున్నట్లు అయితే దయ చేసి బయలుదేరే ముందే మీ ప్రాంత పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించండి. నిగా పెంచేందుకు అది తోడ్పడుతుంది. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మీరు ఒక చోటు నుండి వేరే చోటుకు ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ఇంట్లో లేనప్పుడు, ఆ వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయి. మీరు ఎక్కడికి వెళ్తున్నారో, ఎప్పుడు వస్తారో అందరికీ తెలిసిపోతే, మీ వ్యక్తిగత భద్రతకు కూడా ఇబ్బంది కలగవచ్చు. అపరిచితులు మిమ్మల్ని ట్రాక్ చేయడానికి లేదా అనుసరించడానికి కూడా అవకాశం ఉంటుంది. మీరు ఉన్న ప్రస్తుత లొకేషన్‌ను లేదా ఇల్లు ఖాళీగా ఉన్న విషయాన్ని సూచించే లొకేషన్ ట్యాగ్‌లు లేదా చెక్-ఇన్‌లు ఉపయోగించకండి. మీ సోషల్ మీడియా పోస్టులు కేవలం మీ కుటుంబ సభ్యులకు లేదా నమ్మకమైన స్నేహితులకు మాత్రమే కనిపించేలా ప్రైవసీ సెట్టింగ్స్‌ను ఎప్పటికప్పుడు సరిచూసుకోండి.ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత భద్రత చాలా ముఖ్యం, కాబట్టి మీ జాగ్రత్తలో మీరు ఉండటం చాలా అవసరం. జిల్లా పోలీసుల విజ్ఞప్తి: "జాగ్రత్తగా ఉండండి %-% సురక్షితంగా పండుగ జరుపుకోండి."

# జిల్లాలో జీఎస్టీ ఛాంపియన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** జిల్లాలో జీఎస్టీ ఛాంపియన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు సూచనలు జారీ చేసినట్లుశనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అమలులో భాగంగా... ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి వెబ్‌సైట్ లింక్:లో అందరు అధికారులూ వెంటనే లాగిన్ అవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ ను జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ గా రిజిస్టర్ చేయడం జరుగుతుంది. అనంతరం జేసి జిల్లా స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని. పేర్కొన్నారు. మండల స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్లు తమ పరిధిలోని గ్రామ వార్డు సచివాలయ స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్లను నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాకే మొబైల్ యాప్ యాక్టివేషన్ జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి మొబైల్ యాప్ లింక్ ద్వారా ఈవెంట్స్ షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్ (ఫోటోలు, రిపోర్ట్స్ అప్‌లోడ్) చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయి వరకు రిజిస్ట్రేషన్ అత్యంత ప్రాధాన్యం కలిగి ఉందని, వెంటనే చర్యలు తీసుకుని త్వరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# అమ్మ ఆసుపత్రి పై విచారణ చేపట్టిన డి .యం .హెచ్ .ఓ

.డాక్టర్ ఈ బి దేవి






అనంతపురం,వైద్యం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 27 :** అనంతపురం పట్టణం 5 వ రోడ్ లోని హనుమాన్ కాలనీకి చెందిన శిరీష గత కొన్ని నెలలుగా గర్భిణి పరీక్షలు, చికిత్సలు కోసం అమ్మ ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ శివజ్యోతి తో చూపించుకుంటూ చివరికి డెలివరీ కోసం 20 వ తేదీ ఆసుపత్రినందు చేరడం జరిగింది అని అదే రోజు డాక్టర్ శివజ్యోతి సిజేరియన్ ఆపరేషన్ చేసి మగబిడ్డని కాన్పు చేసింది అని ఐతే పుట్టిన బాబు అనారోగ్యంగా ఉండడం తో డాక్టర్ శివజ్యోతి పట్టణం లోని హృదయ చిన్నపిల్లల ఆసుపత్రికి వెళ్ల మని చెప్పడంతో వారు వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు ఐనప్పటికీ బాబు ఆరోగ్యం కుదురు పడక పోవడంతో హృదయ ఆసుపత్రి వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లమని చెప్పడంతో 24 వ తేదీ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ 25 తేదీ బాబు మరణించాడు దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన తల్లిదండ్రులు వారి బంధువులు పుట్టిన బాబుమరణానికి కారణం డెలివరీ చేసిన అమ్మ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శివజ్యోతి యొక్క నిర్లక్ష్యమే కారణమని డెలివరీ కోసం ఆసుపత్రికి వెళ్లిన తర్వాత ఆమె శ్రద్ధ తీసుకుని చికిత్స చేయలేదని ఉమ్మ నీరు పోయి తల్లి కడుపులో బిడ్డ ఊపిరి ఆడక మృతి చెందింది అని వారు ఆసుపత్రి యాజమాన్యం వైద్యులు డా శివజ్యోతి తో పాటు ఆమె భర్త డాక్టర్ మనోరంజన్ రెడ్డి తో వాదనకు దిగారు ఈ ఘటన లో హాస్పిటల్ లో తీవ్ర గొడవ జరిగినట్టు సమాచారం అందుకున్న డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి ఆసుపత్రిని తనిఖీ చేసి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శివజ్యోతి ని ,పలు ప్రశ్నలు అడిగి డెలివరీ చేయడాని ఆలస్యం చేయడం ఏమిటి అని ఆరా తీశారు అలాగే ఆసుపత్రి లో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది వివరాలు సేకరించారు ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది యొక్క వివరాలు డి యం హెచ్ ఓ కార్యాలయం కు తెలపక పోవడం, సిబ్బంది తక్కవ మంది వుండడం మొదలగు విషయాలు వెలుగు చూడటంతో వివరణ కోరణం జరిగింది అలాగే పుట్టిన బిడ్డ చనిపోవడానికి కారణం, తదుపరి చర్యలు తీసుకోవడం కోసం వైద్య నిపుణులతో కమిటి ఏర్పాటు చేస్తున్నట్టు వారు ఇచ్చే నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .



# కాళేశ్వరం నుంచి బనకచర్ల దాకా..



రాజమండ్రి.. ఈ పేరు తెలుగువారిలో ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక భావనను కలిగిస్తుంది. ఇది తెలుగు సినిమాల ప్రభావం వల్ల కావచ్చు. కానీ, వాస్తవానికి కొబ్బరి చెట్లు, పచ్చటి పొలాలు, ప్రవహించే కాలువలు, నీళ్ల ప్రవాహాన్ని నియంత్రించే పాత లాకులతో ఈ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. మరీ ముఖ్యంగా ఇక్కడి ప్రజల మాటకారితనం, ఆత్మైస్థైర్యం కట్టిపడేస్తాయి. సినిమాల్లో ఈ ప్రకృతి రమణీయత ఒక మాయజాలంలా కనిపిస్తుంది. రాజమండ్రి అనగానే మనకు వెంటనే గుర్తుకువచ్చేది.. నిండుగా పారే గోదావరి, ఆ నదిపై విస్తరించిన ఐదు కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి. ఒక్క మాటలో చెప్పాలంటే, మనుషులు, ప్రకృతి మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధానికి ఈ ప్రాంతం ప్రతీక అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ధవళేశ్వరం బ్యారేజీ నిర్మాణానికి ముందు ఉభయ గోదావరి జిల్లాలు దుర్భిక్ష ప్రాంతాలుగా ఉండేవి. అభివృద్ధికి దూరంగా ఉండే ఈ ప్రాంతాలు తరచూ కరువు, వరద ప్రభావానికి గురయ్యేవి. 183233లో తీవ్రమైన కరువు, ఆ తర్వాత 183538 మధ్యకాలంలో వరుసగా మూడేండ్లు కరువు, 1839లో తుఫాను, ఆ తర్వాత సంవత్సరాల్లో కూడా విపత్తులు ఆ ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. వరుస కరువులు, విపత్తుల కారణంగా ఆహారం లేక నిరాశ్రయులై ఆ ప్రాంతంలోని మూడో వంతు ప్రజలు మరణించారు. ఈ కాలాన్ని చరిత్రకారులు 'డొక్కల కరువు'గా (శరీరంలో మాంసం లేకుండా కేవలం ఎముకలు కనిపించే స్థితి) పేర్కొంటారు. ఆ కాలంలో బతుకడానికి పిల్లలను కొన్ని అణాలకే అమ్మేవారని ఒక సందర్భంలో సర్ ఆర్థర్ కాటన్ కుమార్తె ఎలిజబెత్ రీడ్ కాటన్ (లేడీ హోప్) చెప్పారు. ఈ దుస్థితికి విరుద్ధంగా నేడు గోదావరి డెల్టా అత్యంత సారవంతమైన, వ్యవసాయ ఉత్పాదకత కలిగిన ప్రాంతంగా మారింది. ఇది సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం ఆనకట్ట వల్లే సాధ్యమైంది. 1847లో ప్రారంభించి, 1852లో పూర్తయిన ఈ ఆనకట్ట ప్రజలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడటమే కాకుండా ఆధునిక సాగునీటి వ్యవస్థకు బాటలు వేసింది. ఆయనను ఇప్పటికీ అక్కడి ప్రజలు ఆరాధిస్తారు.

అయితే, విమర్శనాత్మక దృష్టితో చూస్తే కాటన్ ఈ ఆనకట్టను బ్రిటిష్ ప్రభుత్వ ప్రయోజనాల కోసం నిర్మించారని భావించవచ్చు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి భూమి శిస్తు ద్వారా ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని.. కరువు నివారణ, ఈ ప్రాంత అభివృద్ధి ద్వితీయ లక్ష్యాలని విమర్శకులు అంటారు. రాజమండ్రి దగ్గర గోదావరి నది ఏడాది పొడవునా నిండుగా ప్రవహించడానికి ధవళేశ్వరం ఆనకట్ట కారణం. ఇది రాజమండ్రి నుంచి సుమారు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ ఆనకట్ట లేకుంటే ఒక్కసారి ఆ ప్రాంతాన్ని ఊహించుకోండి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. తెలంగాణ అంతటా గోదావరిపైన ఇలాంటి బ్యారేజీలను నిర్మించి ఉంటే రాజమండ్రి వంటి అనేక సాంస్కృతిక కేంద్రాలతో తెలంగాణ విలసిల్లేది. అయితే, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించినప్పటికీ, అవి రాజకీయ క్రీడలో పావులుగా మారడం తెలంగాణ చేసుకున్న దురదృష్టకరం. తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాలు రాజకీయాల వల్ల తెలంగాణ రైతాంగానికి అందకపోవడం మన దౌర్భాగ్యం. ఇక్కడ ఇంకో ఉదాహరణ కూడా చెప్పుకోవాలి. అది ఉమ్మడి ఏపీలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్. దీన్ని నిర్మించకముందు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు కరువుతో అల్లాడేవి. ఆ జిల్లాల ప్రజలు తక్కువ జీవన ప్రమాణాలతో బాధపడేవారు. గోదావరి జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాల రాజకీయ, సాంస్కృతిక ప్రాబల్యం కూడా చాలా తక్కువ. అయితే, ఈ ప్రాజెక్టును నిర్మించాక ఈ జిల్లాలు సామాజిక, ఆర్థికపరంగానే కాదు, రాజకీయపరంగానూ అసాధారణమైన వృద్ధి సాధించాయి.

ఈ ప్రాంతం అభివృద్ధి ప్రధానంగా కుల రాజకీయాలు, మీడియా, చలనచిత్ర పరిశ్రమలో కులాధిపత్యానికి దారితీసింది. కాళేశ్వరం, బనకచర్లపై నేడు చర్చ జరుగుతున్న నేపథ్యంలో ధవళేశ్వరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల పోలిక, వాటి వల్ల జరిగిన మార్పులపై చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. నీటిపారుదల ప్రాజెక్టులు ఆ ప్రాంత ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, రాజకీయ ప్రాబల్యాన్ని, సాంస్కృతిక ఆధిపత్యాన్ని పెంచడానికి కూడా దోహదపడతాయి. ధవళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆర్థికంగా ఎదిగిన ఉభయ గోదావరి జిల్లాలు మద్రాస్-ఆంధ్ర రాజకీయాలను ప్రభావితం చేయగా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చెందిన కృష్ణా-గుంటూరు జిల్లాలు ఉమ్మడి ఏపీ రాజకీయాలను శాసించాయి. ఉభయ గోదావరి జిల్లాలు గాని, కృష్ణా-గుంటూరు జిల్లాలు గాని ఆయా ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించకముందు తెలంగాణలోని ఏ ఒక్క జిల్లా కంటే కూడా ముందంజలో లేవనే విషయాన్ని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు గుర్తించాలి. ఖర్చు లేకుండా సాగు నీరు లభ్యమవడంతో ఈ జిల్లాల్లో వ్యవసాయం లాభసాటిగా మారింది. వ్యవసాయంలో వచ్చిన 'మిగులు' ద్వారా వారి రాజకీయ ఆధిపత్యం పెరిగింది. నీటిపారుదల ప్రాజెక్టులు లేకుండా రాజకీయ నాయకత్వం బలపడదు. ఈ కోణంలో ఆలోచిస్తే కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపెట్టడం ఒక రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నది. కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం, తద్వారా దానిపై నిరర్థక ప్రాజెక్టుగా ముద్ర వేసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం వారి మొదటి లక్ష్యం. రెండవది, ఆర్థికంగా ఎదగకుండా చేసి తెలంగాణపై వెనుకబడిన ప్రాంతంగా ముద్రవేసి, ఇక్కడి ప్రజలను శాశ్వతంగా ఆత్మన్యూనతాభావంలో ఉంచడం.

ఇక బనకచర్ల విషయానికి వద్దాం. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించనున్న ప్రాంతం, అంతర్-బేసిన్ జలాల మళ్లింపు, ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత సమయంపై తెలంగాణవాదులు ఎక్కువగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మిగులు జలాలు' అనే భావనను తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు వ్యతిరేకిస్తున్నారు. చివరి ప్రాజెక్టును దాటిన తర్వాత నదిలో లభ్యమయ్యే నీటిని 'మిగులు'గా పరిగణించాలని ఇంజినీర్లు వాదిస్తున్నారు. ఈ లెక్కన గోదావరి విషయంలో ధవళేశ్వరం బ్యారేజీని దాటిన తర్వాతే పారే జలాలను మిగులుగా పేర్కొనాలి. అందువల్ల మిగులు జలాలపై ఆధారపడి నిర్మించే ఏ ప్రాజెక్టు అయినా ధవళేశ్వరం దిగువన ఉండాలే తప్ప, ఎగువన కాదని వారు వాదిస్తున్నారు. అట్లాగే, ఎగువ ఉన్న నదీ పరీవాహక తీర రాష్ట్రాల అవసరాలు పూర్తిగా తీర్చకుండా అంతర్-బేసిన్ మళ్లింపు జరగకూడదని వారు గట్టిగా వాదిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల పుణ్యమాని తెలంగాణలో దశాబ్దాల తరబడి గోదావరి ఎండిపోయింది. గోదావరి వల్ల తెలంగాణకు ఇసుమంతైనా ప్రయోజనం కలగలేదు. అందుకే, స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తన సాగు, తాగునీటి అవసరాలను తీర్చుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ప్రస్తుతం కాళేశ్వరం చుట్టూ జరుగుతున్న పరిణామాలు, రాజకీయ వివాదాలన్నీ పలు అనుమానాలను లేవనెత్తుతున్నాయి. గోదావరి నీటిని ఇలాగే వదిలేయడం ద్వారా ఏపీకి లబ్ధి చేకూర్చడం, ఇతర నదీ బేసిన్లకు జలాలను తరలించడం దీని వెనుక ఉన్న ఉద్దేశమని తెలుస్తున్నది. తమిళనాడులో ఓట్లు కొల్లగొట్టడానికి బనకచర్ల ద్వారా పెన్నా, తూతపూర్చు బేసిన్లకు గోదావరి నీటిని మళ్లిస్తున్నట్టయితే తెలంగాణకు జరిగే నష్టం అంతా ఇంతా కాదు. అది తరతరాలకు శాపంగా మారుతుంది. ఎందుకంటే పోతిరెడ్డిపాడు ఉదాహరణ మన కండ్లముందే ఉన్నది. కాళేశ్వరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అణా పైసా ఇవ్వలేదు. అయినా తెలంగాణ ప్రభుత్వమే పూర్తిగా తన సొంత వనరులతో ఈ ప్రాజెక్టును నిర్మించుకున్నది. నయా పైసా ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కాళేశ్వరం ద్వారా తెలంగాణకు అందుతున్న నీటిని ఇతర రాష్ట్రాల ప్రయోజనాల కోసం మళ్లించాలని చూస్తున్నది. తెలంగాణ జలాల విషయంలో 'అమ్మ పెట్టదు అడుక్కుతిననివ్వదుట' అన్నట్టుగా కేంద్రం వ్యవహరిస్తున్నది.

బనకచర్లకు సంబంధించి మరో అతిపెద్ద సమస్య ఏమంటే.. పక్షపాత ధోరణిని అవలంబిస్తున్న మీడియా, వాటిలో వస్తున్న కథనాలు. ఈ మీడియా ఎలాంటిదో అర్థం చేసుకునేందుకు కాళేశ్వరం విషయంలో జరిగిన విమర్శలు, దుష్ప్రచారమే చక్కని ఉదాహరణ. ఆర్థికంగా ఈ ప్రాజెక్టు సాధ్యపడుతుందా? ఆర్థిక భారం, స్థిరత్వం, పర్యావరణానికి జరిగే నష్టం, ప్రాజెక్టు వల్ల ముంపు, అటవీ సంరక్షణ, ముఖ్యంగా తెలంగాణకు నీళ్లు ఎందుకు అవసరమనే ప్రాథమిక ప్రశ్న సహా అనేక అంశాలపై దుష్ప్రచారం చేస్తూ ఈ మీడియా ప్రశ్నలు లేవనెత్తింది. తెలుగు, ఇంగ్లిష్ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇలాంటి ప్రశ్నలతో కూడిన కథనాలే ఎక్కువగా కనిపించాయి. ప్రధానమైన ప్రశ్నలు ఏమంటే.. నీళ్లను లిఫ్ట్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అంతగా ఖర్చు చేస్తున్నది? అందుకు అవసరమైన విద్యుత్తు భారాన్ని ఎందుకు మోయాలి? తెలంగాణను తరతరాలుగా కరువు ప్రభావిత ప్రాంతంగా ఉంచాలనుకోవడమే వారి ఉద్దేశమని సుస్పష్టం. పెరిగిన నీటిపారుదల వసతి అధిక వరి సాగుకు దారితీస్తుందని, తద్వారా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు పెరుగుతాయని కొందరు నిపుణులు వాదించడం విడ్డూరం. అటవీ భూములు మునిగిపోవడాన్ని ప్రస్తావిస్తూ పర్యావరణ ఆందోళనలను లేవనెత్తారు. అయితే, ఎక్కడ కూడా ఉమ్మడి ఏపీలో తెలంగాణ దశాబ్దాలుగా ఎదుర్కొన్న నిర్లక్ష్యం గురించి గాని, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి గాని ప్రస్తావించలేదు. తెలుగు, ఆంగ్ల మీడియాలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సమర్థిస్తూ ఒక్క కథనం కూడా ప్రచురితం కాలేదు. దీంతో జాతీయ ఆంగ్ల మీడియాలోనూ ఇలాంటి కథనాలే వచ్చాయి. నేటికీ కాళేశ్వరం వల్ల తెలంగాణలో జరిగిన మార్పు గురించి దేశ ప్రజలకు తెలియదు. ఈ ప్రతికూల ప్రచారం జాతీయ నిపుణులు, కేంద్ర పాలనా యంత్రాంగం, ట్రిబ్యునళ్లు, ఇతర వర్గాల వరకు అంతకంతకూ వ్యాపించింది. ధవళేశ్వరం లేదా నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల ప్రభావం నీళ్లకు అతీతంగా ఉంటుంది. అది మేధో మూలధనాన్ని సృష్టిస్తుందని గుర్తించడం చాలా ముఖ్యం. తెలంగాణ విషయంలో కాళేశ్వరానికి మద్దతిచ్చే నిపుణులు, మేధావుల గొంతుకలు జాతీయ చర్చలో చాలా తక్కువగా వినిపించాయి. పక్షపాత మీడియా సంస్థలు వారి గొంతుకలను నొక్కివేశాయి. అందుకే దుష్ప్రచార కథనాలు ఈ చర్చలో ఎక్కువగా ఆధిపత్యం చెలాయించాయి. ఇప్పుడు బనకచర్ల విషయానికి వద్దాం. నేడు దేశంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట బనకచర్ల. ఆ ప్రాజెక్టు ఆర్థికంగా సాధ్యపడుతుందా? దాని ఆర్థిక భారం మాటేమిటి? నదీ పరీవాహక ప్రాంతం వెలుపల నీళ్లను ఎందుకు మళ్లిస్తున్నారు? అంత అత్యవసరం ఏమొచ్చింది? అని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతాంగం నిలదీస్తున్నది. కాళేశ్వరం విషయంలో తీవ్ర చర్చనీయాంశమైన నీటిని ఎత్తిపోసే ఖర్చు గురించి ఇప్పుడు ఏ ఒక్క మేధావి కూడా గొంతు పెగలడం లేదు. పర్యావరణ సమస్య ఇప్పుడు అకస్మాత్తుగా తక్కువ ప్రాధాన్యాంశంగా మారిపోయింది. ప్రతిపాదిత పైప్‌లైన్లు నల్లమల అటవీ ప్రాంతం నుంచి వెళ్తాయి. దాని వల్ల సున్నితమైన పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుంది. భారీ జలాశయాల నిర్మాణం వల్ల అక్కడి స్థానికులు నిరాశ్రయులవుతారు. కాళేశ్వరంపై విమర్శలు గుప్పించిన న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలు సహా పౌర సమాజం ఇప్పుడు బనకచర్ల విషయంలో మౌనం దాల్చడం ఆందోళనకరం. ఈ గొంతుకలన్నీ మూగబోవడంతో బనకచర్ల పట్ల తెలంగాణ అభ్యంతరాలను నొక్కిపెట్టడం ద్వారా ఒక వర్గం మీడియా పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నది. బనకచర్ల విషయంలో ఇలాంటి ఆందోళనలను లేవనెత్తితే వాటిని అభివృద్ధి నిరోధకులుగా అభిప్రాయాలుగా, రాజకీయ ప్రేరేపితమైనవిగా ఈ మీడియా తోసిపుచ్చుతున్నది.

ఇప్పుడు కూడా తెలంగాణకు బనకచర్ల ఏ విధంగా నష్టం చేస్తుందో తెలియజేయకుండా దాని వల్ల ఆంధ్రకు కలిగే ఉపయోగాల గురించి ఎక్కువగా ప్రస్తావిస్తున్నది. అదీ తెలంగాణ ఎడిషన్లలో. ఇది బానిస మనస్తత్వాలపై ప్రయోగించే సాధనం. తన అవసరాలు, తను ఏం కోల్పోతున్నాడో బానిసకు తెలియకుండా దాచిపెట్టి.. యజమాని, ఆయన కుటుంబ అవసరాలను ప్రముఖంగా చూపెట్టే ప్రయత్నంలో బానిసను త్యాగాల దిశగా నడిపించే ప్రయత్నం జరుగుతుంది. పోతిరెడ్డిపాడు విషయంలో అదే జరిగింది. ఇప్పుడు బనకచర్ల విషయంలో అదే జరుగుతున్నది.

మహబూబ్ నగర్, నల్లగొండ, ఖమ్మం రైతులను విస్మరించి కరువు జిల్లాల పేరుతో కృష్ణా నీళ్లను ఏపీకి తరలించినట్టు.. ఇప్పుడు అదే ప్రాతిపదికన తెలంగాణ రైతుల ప్రయోజనాలను తక్కువ చేసి చూపుతూ బేసిన్‌లో లేని రైతుల ప్రయోజనాలే ముఖ్యమన్నట్టు వార్తలు ప్రచురిస్తున్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఈ మీడియా రాసిన వార్తలను మనం చూశాం. కాళేశ్వరానికి వ్యతిరేకంగా జాతీయ నిపుణులు మొదలుకొని అనామకులు చెప్పే విషయాల వరకు మొదటి పేజీల్లో ఏ విధంగా ప్రచురించారో గుర్తుచేసుకోవాలి. ఎక్కడా వినపడని, చదువని వాదనలను కాళేశ్వరంపై ప్రచురించారు. టీవీల్లో ప్రసారం చేశారు. జల నిపుణులుగా చెప్పుకొనే వ్యతిరేకుల అభిప్రాయాలకు ఇచ్చిన విలువ కాళేశ్వరం వల్ల ఒనగూడే ప్రయోజనాలకు ఈ మీడియా ఇవ్వలేదు. నరనరానా తెలంగాణ అంటే వ్యతిరేకత నింపుకొన్న ఒక మేధావి వర్గం కాళేశ్వరం వల్ల కళ్లకు కనిపిస్తున్న అభివృద్ధిని విస్మరించింది. వారికే ఈ మీడియా పెద్దపీట వేస్తున్నది. ముఖ్యంగా వారి అభిప్రాయాలను ప్రచురిస్తున్నాయి ఈ పత్రికలు. టీవీల్లో చూపిస్తున్నారు. కాళేశ్వరం విషయంలో అదే జరుగుతున్నది. కాళేశ్వరం, బనకచర్ల కథనాల్లో మనకు ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. తెలంగాణను కించపరచడం, తెలంగాణ ప్రయోజనాలను తక్కువ చేయడం, తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీయడమే ఈ వర్గం మీడియా లక్ష్యం. తాము చదివే పత్రికలు, చూసే టీవీ చానళ్లు చాలా అరుదుగా తమ సమస్యలను ప్రస్తావిస్తాయని తెలంగాణ రైతు లు గుర్తించాలి. తాము చెప్పింది, చూపించిందే ముఖ్యమైన అంశమని భావించేలా ఈ పక్షపాత మీడియా తెలంగాణ ప్రజలపై తమ అభిప్రాయాలను రుద్దుతుంది. తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించే మీడియా, వార్తాపత్రిక లు.. తెలంగాణ ప్రయోజనాలను సమర్థించే పత్రికల కంటే ఎక్కువగా ప్రాచు ర్యం పొందడం మన దురదృష్టకరం.

## రోడ్డు భద్రతే ధ్యేయం! - జిల్లావ్యాప్తంగా

# పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు..



రాయచోటి, (కదిలించే వార్త) సెప్టెంబర్ 27 : కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, ఐపీఎస్ ఆదేశాలు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో వాహనదారులు, ప్రజలకు పోలీసులు ముఖ్యమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.



సురక్షిత ప్రయాణానికి పాటించాల్సిన ముఖ్య నియమాలు సూచనలు తెలియజేశారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. ఈ నియమాన్ని ఉల్లంఘించిన తల్లిదండ్రులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచం లాంటిదని అధికారులు వివరించారు. వేగంగా, పరిమితికి మించి లోడ్ చేసి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్యా నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. డ్రంకెన్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రయాణాన్ని కూడా సురక్షితంగా మార్చాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహిళాభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తాం

### మహిళలు, చిన్నారుల రక్షణే ప్రధాన ధ్యేయం

### అసెంబ్లీ జాయింట్ కమిటీల సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే పరిటా సునీత

### అసెంబ్లీ ప్రాంగణంలో ఉభయసభల స్పీకర్ల ఆధ్వర్యంలో సమావేశం



విజయవాడ, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మహిళాభ్యున్నతికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు అసెంబ్లీలో నియమించిన ఎనిమిది జాయింట్ కమిటీలలోని సభ్యుల తొలి సమావేశాన్ని నిర్వహించారు. మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. శాసనసభకు పనిభారం ఎక్కువగా ఉన్నందున కమిటీలు.. బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవాల్సిన అవసరం ఉందని ఉభయసభల స్పీకర్లు సభ్యులకు సూచించారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్చించి పరిష్కార మార్గాలను సూచించాలని చెప్పారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చట్టసభలకు ఈ కమిటీలు ఎంతో కీలకంగా మారబోతున్నాయన్నారు. ముఖ్యంగా శాసనసభలో అన్ని అంశాలు చర్చించే అవకాశం ఉండదని.. క్షేత్ర స్థాయిలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు పడే ఇబ్బందులు చాలా ఉన్నాయన్నారు. మహిళాభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం అందిస్తున్నారని.. అయితే ఇంకా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం మరింత పకడ్బందీగా చట్టాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రాంతంలో గమనిస్తున్న అన్ని అంశాలను మహిళా, శిశు కమిటీ ఛైర్మన్ ద్వారా సభాపతుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఎరుపు రంగు పాలకూరతో ఎన్నో లాభాలు..


## తరచూ తినాల్సిందే..!

మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. పాలకూరను తింటే అనేక పోషకాలు కూడా లభిస్తాయి. అయితే పాలకూర పేరు చెప్పగానే ఆకుపచ్చ రంగులో ఉండే ఆకులే ఊహకు వస్తాయి. కానీ మీకు తెలుసా ? ఇందులోనూ అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో ఎర్ర పాలకూర కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులోనూ ఉంటుంది. మార్కెట్‌లో మనకు ఈ పాలకూర కూడా లభిస్తుంది. ఎరుపు రంగు పాలకూరలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే ఆ కూరకు ఎరుపు రంగు వస్తుంది. ఆకుపచ్చ రంగు పాలకూరలాగే ఎరుపు రంగు పాలకూర కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

ఎరుపు రంగు పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులో బీటా సయనిన్స్, ఆంథో సయనిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకుపచ్చ పాలకూరలో ఉండవు. అందువల్ల ఎరుపు రంగు పాలకూరను తింటే యాంటీ ఆక్సిడెంట్లను అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య చాయలు తగ్గుతాయి. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారుతుంది.

# తనదాకా వస్తే గానీ..



ఓ మహిళ ఒక రోజు గాంధీజీ వద్దకు వచ్చారట. గాంధీజీతో తన గోడు ఇట్లా వెళ్లబోసుకున్నారట. 'బాపూజీ.. నా కుమారుడు నిత్యం బెల్లం తింటున్నాడు. ఎంత చెప్పినా వినడం లేదు. మీరు చెప్తే వింటాడని మీ వద్దకు తీసుకొచ్చాను' అని ఆమె చెప్పారట. అయితే తనకు ఓ వారం రోజుల సమయం కావాలని ఆమెను గాంధీజీ అడిగారట. అంత వ్యవధి ఎందుకని గాంధీజీని తన అనుచరులు అడిగారట. వారం రోజుల తర్వాత ఆ బాలుడిని పిలిపించి బెల్లం తినొద్దని గాంధీజీ చెప్పి పంపించారట. తనకూ బెల్లం తినే అలవాటు ఉన్నది కాబట్టే, తాను మారిన తర్వాత గానీ ఇతరులకు నీతులు చెప్పొద్దనే ఉద్దేశంతోనే తాను మొదట ఆ బాలునికి దీని గురించి చెప్పలేదని గాంధీజీ తన అనుచరులకు చెప్పారట. అంటే తాను పాటించకుండా ఏ విషయం ఇతరులకు చెప్పొద్దని గాంధీజీనే చెప్పారు. ఇదంతా ఇప్పుడెందుకు అంటే మీడియా గొంతు నొక్కేస్తున్నారని గతంలో చెప్పిన మన ముఖ్యమంత్రి ఇప్పుడు అదే మీడియా విషయంలో, ప్రధానంగా జర్నలిస్టుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు గురించి చెప్పేందుకే ఈ ఉపోద్ఘాతం. రాష్ట్ర ముఖ్యమంత్రి తాను విపక్షంలో ఉన్నప్పుడు మీడియా హక్కుల గురించి మాట్లాడారు. జర్నలిస్టులకు అండగా ఉంటానన్నారు. నాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పిన ఆయన ఇప్పుడు తనను ప్రశ్నిస్తున్నవారిని అసలు జర్నలిస్టులే కాదంటున్నారు. అంతేకాదు, మీడియా మీట్‌లో ముందు వరుసలో కాలు మీద కాలేసుకొని కూర్చుని తమకు నమస్కారం పెట్టాలనే ధోరణిలో జర్నలిస్టులు ఉంటున్నారని ఎద్దేవా చేస్తూ, అలాంటివారి చెంప చెల్లుమనిపించాలన్నారు. అంతేకాదు, కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారని కూడా ఫైరయ్యారు. 'అ ఆ'లు కూడా రానివారు తాము జర్నలిస్టులమ ని చెప్పుకొంటున్నారని సెలవిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ పాలన గురించి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని కొందరి చేత పనిగట్టుకుని దుష్ప్రచారం చేయించిన ఆయనకు నాటి మీడియా ఎంతో నచ్చింది. అప్పట్లో ఏ ఆధారాలు లేకుండానే బురదజల్లిన ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి సహా నాడు వాటిని ప్రసారం చేసిన జర్నలిస్టు సమూహాల గురించి ఆహా ఓహో అంటూ కొనియాడారు. కానీ, ప్రస్తుతం అధికారంలోకి రాగానే అవే వేళ్లు తన వైపునకు చూపేసరికి అసెంబ్లీ సాక్షిగా బట్టలూడదీసి జర్నలిస్టులను కొట్టాలంటున్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఒక వేదికగా నిలిచే ప్రెస్ క్లబ్‌ను కల్లు కాంపౌండ్, పబ్బులతో పోల్చడం ముఖ్యమంత్రికే చెల్లింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భానికి ముందు కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తమ ఇష్టానుసారంగా మాట్లాడారు. అప్పుడు సంతోషపడిన ఇదే సీఎం, ఇప్పుడు కస్సుబుస్సులా డుతున్నారు. తన దాకా వస్తే ఇలా ఉంటుం దా? కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు, మీలాంటి రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం పనిచేస్తే జర్నలిస్టు సమాజమంతా తప్పు చేసినట్టు మాట్లాడటం, చులకనభావంతో చూడ టం సరికాదు. జర్నలిస్టులు అనేవాళ్లను సమాజంలో చెడుగా చూపించే ప్రయత్నాన్ని మీరు పనిగట్టుకుని చేయడాన్ని జర్నలిస్టులు గాని, జర్నలిస్టు సంఘాలు గాని సహించవు. మన సీఎం మాత్రమే కాదు, ఆయన పాత మిత్రులు, ఆ మిత్రులకు తోడైన కొందరు కొత్త మిత్రులు.. అందరూ మీడియాపై విరుచుకుపడుతున్నవారే. ఎటొచ్చి జర్నలిస్టులే ఎటూ కాకుండాపోతున్నారు. రాహుల్‌గాంధీ నిత్యం ప్రజాస్వామ్యం గురించి, భావప్రకటనా స్వేచ్ఛ గురించి మాట్లాడుతున్నారు. చేతిలో రాజ్యాం గం పుస్తకాన్ని పట్టుకొని తిరిగే ఆయనకు ఆ రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1)(ఏ) భావప్రకటనాస్వేచ్ఛ గురించి బాగా తెలుసు కాబట్టి, మీడియాకు స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నారు. తన గురించి ఎవ్వరు , ఏం మాట్లాడినా ఫర్వాలేదంటున్నారు. తనకు నచ్చిన విధంగా ముందుకెళ్తానని చెప్తున్నారు. కానీ, మన సీఎం మాత్రం, వాళ్ల అధినాయకుడి బాట కు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ఏడాదిన్నరలోనే తమను ప్రశ్నించిన జర్నలిస్టులపై ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో మన కండ్లముందున్నది. ఒక చెం ప కొడితే మరో చెంప చూపించాలనే గాంధీజీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఏనాడో గాలికి వదిలేసింది. అయితే మన ముఖ్యమంత్రి గాంధేయ మార్గంలో నడుస్తున్నానని బయటకు చెప్తూనే అనేక చోట్ల ఆవేశంతో మాట్లాడే మాట లు యథావిధిగా మీడియా ప్రసారం చేస్తే మాత్రం సదరు ముఖ్యమంత్రికి చిర్రెత్తుకొస్తుంది. పలు సభల్లో ఆయన మాట్లాడుతూ పేగులు మెడలో వేసుకుంటానని, బట్టలూడదీసి కొడతానన్నారు. ఆ మాటలను యథావిధిగా ప్రసారం చేస్తే జర్నలిస్టులపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటే జర్నలిస్టులు అదే విషయాన్ని రాస్తారు. లేదు, ప్రజా కంటకంగా పాలన సాగుతుంటే దానిని ప్రశ్నల రూపంలో సంధించి పాలకులకు తెలిసివచ్చేలా చేస్తుంటా రు. పాలకులనేవారు సద్విమర్శలను, సూచన రూపంలో వచ్చే వార్తలను అనుకూల దృక్పథంతో తీసుకోవాలి. అంతేకానీ, మీడియా సం స్థలు తమకు బాకా ఊదాలని, ఇంద్రుడు చం ద్రుడు అని పొగడాలని, తాము ఏం చేసినా ఏ నిర్ణయం తీసుకున్నా అదే సరైనదన్న రీతిలో వార్తలు కవర్ చేయాలని భావించడం పెద్ద తప్పు. తమ తప్పులను సరిచేసుకోకుండా మీడియాపైనా, జర్నలిస్టులపైనా విరుచుకుపడటం ఈ మధ్య ప్రతీ ఒక్కరికి ఫ్యాషన్‌గా మారింది. ఏ విభాగంలోనైనా ఒక్కరో, ఇద్దరో తప్పులు చేస్తుంటారు, అంతమాత్రాన మొత్తం ఆ విభాగానికే అంటగట్టడం, తక్కువ చేసి మాట్లాడటం ఏలికలకు తగదు. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిగా భావించే జర్నలిజం, ఆ వృత్తిని ఆధారంగా చేసుకొని జీవిస్తున్న జర్నలిస్టులపై చులకనాభావం తగదు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు రాజకీయులు ప్రతిబంధకాలుగా మారడం మంచిది కాదు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710